చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
సోమవారం
14.04.2025

సంపుటి : 15 సంచిక: 215
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్



## దంచికొట్టిన సాల్ట్.. కోహ్లి

**స్పోర్ట్స్ :** రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్ లో బెంగళూరు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు సాల్ట్ 65 (33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), కోహ్లీ 62* (45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) అదరగొట్టడంతో 174 పరుగుల లక్ష్యాన్ని బెంగళూరు 17.3 ఓవర్లలోనే ఛేదించింది. లక్ష్య ఛేదనలో భాగంగా బరిలోకి దిగిన బెంగళూరు మొదటి ఓవర్ నుంచే రాజస్థాన్‌పై ఎదురు దాడికి దిగింది. ఒకవైపు సాల్ట్, మరోవైపు కోహ్లీ ఫోర్లు, సిక్స్‌లు కొడుతూ పరుగుల వరద పారించారు. వీళ్లిద్దరి దూకుడు చూస్తే, మొత్తం టార్గెట్‌ను వీళ్లే పూర్తి చేసేలా కనిపించారు. ఈ క్రమంలో కార్తికేయ వేసిన బంతిని ఎదుర్కొన్న ఫిలిఫ్ సాల్ట్.. యశస్వికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ 40* (28 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్) కలిసి కోహ్లీ మ్యాచ్ ముగించాడు. రాజస్థాన్ బౌలర్లలో కార్తికేయకు ఒక వికెట్ దక్కింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఫిలిప్ సాల్ట్ ఎంపికయ్యాడు.

# కేంద్ర నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి

- మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ము సీఎం రేవంత్ కు ఉందా?
- రేషన్ షాపుల్లో కనీసం ప్రధాని ఫొటో పెట్టకపోవడం దారుణం
- కాంగ్రెస్ సర్కారు అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నది
- ఆరు గ్యారంటీల దగ్గరి నుంచి ప్రతి హామీని తుంగలో తొక్కింది
- అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేది మోదీ మాత్రమే
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కామెంట్స్
- కరీంనగర్ లో 'గావ్ చలో' కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ
- కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బండి సంజయ్



**చట్టం కరీంనగర్:** గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానివేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఆదివారం కరీంనగర్ లోని జూబ్లీనగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. 'మోదీ పాలన మరవొద్దు.. బీజేపీని విడువొద్దన్నారు. దేశమంతటా నరేంద్ర మోదీ కోట్లాది ఇండ్లు నిర్మిస్తే తెలంగాణలో మాత్రం పేదలకు గూడు లేకుండా చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల గురించి తెలిసి కూడా కాంగ్రెస్ హామీలు ఇచ్చిందని బండి సంజయ్ మండిపడ్డారు. బీజేపీకి ఓట్లు ముఖ్యం కాదని.. పేదల ప్రజల సంక్షేమమే ముఖ్యమన్నారు. మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధాలతో కాలం వెళ్లదీస్తోందన్నారు. ఆరు గ్యారెంటీల దగ్గరి నుంచి ప్రతి హామీని తుంగలో తొక్కిందన్నారు. సన్న బియ్యం విషయంలో కిలోకు రూ.37 ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గొప్పనా.. లేక రూ.10 ఇస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు గొప్పదా అని బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రతి పేదకు రూ.37 ఖర్చు పెట్టి మోదీ ప్రభుత్వం రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తుంటే.. రేషన్ షాపుల్లో ప్రధాని ఫొటో పెట్టకపోవడం దారుణమన్నారు.

**అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమానించింది..**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేది ప్రధాని మోదీ మాత్రమేనని బండి సంజయ్ పేర్కొన్నారు. బైక్ ర్యాలీలో పాల్గొన్న ఆయన కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహ పాదాలకు నమస్కరించి విగ్రహాన్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..120 దేశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు చేసుకుంటున్నారని అన్నారు. విగ్రహాలను శుద్ధి చేయడం అంటే వారి ఆశయాలను ముందు తరాలకు అందించడమేనన్నారు. 12 మంది ఎస్సీ ఎంపీలను మంత్రులు చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనన్నారు. దళిత వర్గానికి చెందిన రామ్‌నాథ్‌ను కోవింద్‌ను భారత రాష్ట్రపతిని చేసింది మోదీ సర్కారేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అడుగడున బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిందని బండి సంజయ్ విమర్శించారు. చివరకు అంబేద్కర్ మృతదేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయికి తరలించిన పార్టీ కాంగ్రెస్ అని.. కనీసం పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ఆయన ఫొటో కూడా పెట్టకుండా అవమానించారని ఫైర్ అయ్యారు. నెహ్రూ, ఇందిరాగాంధీకి భారతరత్న ఇచ్చుకున్నారే తప్ప.. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ భావించలేదని బండి సంజయ్ ఆరోపించారు.



## ఆ ఎంపీ పేరు చెప్పే దమ్ము లేదా

- కేటీఆర్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావట్లే
- కంచ గచ్చిబౌలి భూముల ఇష్యూలో ఆయన ఆరోపణలు అర్థరహితం
- మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారు



**చట్టం, హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ చేసి ఆరోపణలు అర్థరహితమని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఆదివారం పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు అర్థరహితమని కొట్టిపారేశారు. కేటీఆర్ మాట్లాడేది ఆయనకే అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారని సెటైర్ వేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి బీజేపీ ఎంపీ వెనకుండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడన్న కేటీఆర్ ఆరోపణలపై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ పేరు చెప్పే దమ్ము, ధైర్యం లేదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. బీజేపీ నేతలు అవివేకంతో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం విమర్శించారు. సీఎం మార్పుపై ప్రకటనలు చేస్తూ వారి అవివేకాన్ని బయటపెట్టుకుంటున్నారని అన్నారు. ఒకవేళ సీఎంను మార్చాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఎప్పుడో ప్రకటన చేసేవా

## గంటలోనే నాలుగు చోట్ల ప్రకంపనలు

- భారత్, మయన్మార్, తజకిస్థన్ లో కంపించిన భూమి
- ఇండ్లలో నుంచి బయటికి పరుగులు తీసిన జనం



**చట్టం, ఢిల్లీ:** ఆదివారం ఉదయం ఒక గంట వ్యవధిలో భారతదేశం, మయన్మార్, తజికిస్తాన్‌లలో నాలుగు చోట్ల భూకంపాలు సంభవించాయి. దీంతో జనం ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మొదటి భూకంపం తజికిస్తాన్‌లోని ఫైజాబాద్‌కు సమీపంలో సంభవించగా, ఆ తర్వాత మయన్మార్‌లోని మీక్టిలాలో, అనంతరం భారతదేశంలోని జమ్మూ కశ్మీర్‌లోగల కిష్త్వార్‌లో, ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో భూకంపాలు నమోదయ్యాయి. ఈ భూకంపాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగలేదు. తజికిస్తాన్‌లో భూకంప తీవ్రత 6.0గా నమోదయ్యింది. దేశంలోని ఫైజాబాద్ సమీపంలో ఈ భూకంపం సంభవించింది. ఉదయం 9:00 గంటలకు భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఒక గంటలో సంభవించిన నాలుగు భూకంపాలలో ఇది మొదటిది. మయన్మార్‌లో భూకంపం 5.5 తీవ్రతతో వచ్చింది. మీక్టిలా సమీపంలో భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. 2025, మార్చి 28న 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం తర్వాత ఈరోజు తిరిగి బలమైన భూకంపం సంభవించింది. జనం ఇళ్ల నుంచి భయంతో బయటకు పరుగులు తీశారు. జమ్మకశ్మీర్‌లోని హిమాలయన్ ప్రాంతంలో 4.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. స్థానికులు భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. ఈ భూకంపం కారణంగా ఎటువంటి నష్టం జరగలేదు. ఇదేవిధంగా ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో 4.0 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ నాలుగు భూకంపాలు ఒక గంట వ్యవధిలో చోటుచేసుకున్నాయి. ఈ భూకంపాలు భారత ఫలకం యురేషియన్ ఫలకంతో ఢీకొనడం కారణంగా సంభవించే టెక్టోనిక్ కదలికల ఫలితంగా చోటుచేసుకుంటున్నాయి.

## భూ భారతి వందేళ్లు ఉంటది

- భూ భారతి వందేళ్లు ఉంటది
- సామాన్య రైతులకు అర్థమయ్యేలా వెబ్ సైట్ డిజైన్
- భద్రతా సమస్యలు రాకుండా ఫైర్ వాల్ ఉండాలి
- అధికారులకు సూచించిన సీఎం రేవంత్ రెడ్డి



**చట్టం హైదరాబాద్:** వందేళ్ల పాటు వినియోగించుకునేందుకు వీలుగా భూ భారతి వెబ్‌సైట్ ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని నేడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భూభారతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సామాన్య రైతులకు సైతం అర్థమయ్యేలా భూ భారతి వెబ్‌సైట్ ఉండాలన్నారు. అత్యాధునికంగా రూపొందించాలని కోరారు. భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఫైర్‌వాల్ ఉండాలన్న సీఎం.. భూభారతి నిర్వహణ బాధ్యతను విశ్వసనీయ సంస్థకు అప్పగిస్తే బాగుంటుందని తెలిపారు. భూభారతి పోర్టల్‌ను సోమవారం జాతికి అంకితం చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**భూముల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే..**

భూములకు భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం, పోర్టల్ ను అందుబాటులోకి తెస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సెక్రటేరియట్ లోని ఆయన చాంబర్ లో ఆదివారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం భూ భారతి పోర్టల్ ను సీఎం రేవంత్ ప్రారంభించి.. జాతికి అంకితం చేస్తారని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో రైతుల భూముల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని చెప్పిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేసి అందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడంలో రెవెన్యూశాఖ మంత్రిగా భాగస్వామ్యం అయ్యే అవకాశం తనకు వచ్చినందుకు తన జన్మ ధన్యమైందన్నారు.

**2029 ఎన్నికలకు ఇదే రెఫరెండం..**

భూ భారతి చట్టాన్ని తొలుత మూడు జిల్లాలలోని 3 మండలాలలో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేయబోతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ 3 మండలాలలో వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్ 2వ నాటికి పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. భూభారతి చట్టం 2029 శాసనసభ ఎన్నికలకు మాకు రెఫరెండమని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలు, రైతులు,మేధావులు నిపుణులతో చర్చించి చట్టాన్ని రూపొందించామన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చాక ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ అడిట్ చేయిస్తామన్నారు.

పోర్టల్ ను ఒకేసారి ఓపెన్ చేయొద్దు..ఒకేసారి భూ యజమానులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు పోర్టల్ ను సందర్శించవద్దని మంత్రి పొంగులేటి రిక్వెస్ట్ చేశారు. దీనివల్ల పోర్టల్ హ్యాంగ్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్ ను ఆగిపోయేలా చేయాలని చూస్తే చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఇప్పటికే పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చారని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్లకు ఇబ్బంది లేకుండా పోర్టల్ డెవలప్ మెంట్ జరుగుతుందన్నారు. మే నెల మొదటి వారంల గ్రామ రెవెన్యూ పాలనా అధికారులను తీసుకొస్తామన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి ప్రాసెస్ మొదలైందన్నారు.

## 30 రోజులకు మించి అమెరికాలో ఉండొద్దు

- ఎక్కువ కాలం ఉంటే ప్రభుత్వ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి
- విదేశీయులకు హెచ్చరికలు జారీ చేసిన డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ



**వాషింగ్టన్:** అమెరికాలో ఎక్కువకాలం ఉంటున్న ఇతర దేశాలకు చెందిన వారు తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ హెచ్చరికలు జారీ చేసింది. 'అమెరికాలో 30 రోజులకు మించి నివసిస్తున్న వారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. నేరం కింద పరిగణించి ఫైన్, జైలు శిక్షలు విధిస్తారు.అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి' అని 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. 'సొంతంగా అమెరికాను వీడటమే ఉత్తమమైన మార్గం. మీ సామాను సర్దుకొని విమానం ఎక్కండి. మీకు ఎటువంటి నేర నేపథ్యం లేకపోతే అమెరికాలో సంపాదించుకొన్న సొమ్మును దాచుకొని బయల్దేరండి' అని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది. ఇలాంటి వారు విమాన టికెట్ సొమ్మును భరించలేకపోతే..రాయితీ ఇచ్చేందుకు అమెరికా ఏర్పాట్లు చేసింది. ఈ నిబంధనలు పాటించకపోతే వెంటనే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతేకాదు.. ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్క రోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని. వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది. ఈ నిర్ణయం నేరుగా హెచ్ 1బీ, విద్యార్థి పర్మిట్లపై ఉండేవారికి వర్తించదు. కానీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో ఉండిపోయే వారిపై మాత్రం దీనిని కచ్చితంగా అమలు చేయనున్నారు. ఎవరైనా హెచ్ 1బీ వీసాపై వచ్చి ఉద్యోగం కోల్పోతే.. వారు నిర్ణీత సమయం దాటి అమెరికాలో ఉంటే మాత్రం చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. విద్యార్థి, హెచ్ 1బీ వీసాదారులు అమెరికా చట్టాలు సూచించిన అన్ని నిబంధనలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

## వనజీవి రామయ్యకు కన్నీటి వీడ్కోలు

- ఖమ్మంలోని రెడ్డిపల్లిలో ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు
- అంతిమ యాత్రకు భారీగా తరలివచ్చిన ప్రకృతి ప్రేమికులు



**చట్టం, ఖమ్మం:** వనజీవి రామయ్య గుండెపోటుతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపరిధి పరిధి రెడ్డిపల్లి శ్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియులు ముగిశాయి. అంతకముందు రామయ్య భౌతికకాయానికి మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి,ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ఖమ్మం జిల్లా కలెక్టర్ కె. శ్రీనివాస్, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి నివాళులర్పించారు. రామయ్యను కడసారి చూసేందుకు, అంతిమ యాత్రలో పాల్గొనేందుకు ప్రకృతి ప్రేమికులు, సామాజికవేత్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. వనజీవి భౌతికకాయాన్ని సందర్శించి కన్నీటి వీడ్కోలు పలికారు. రామయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం రామయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. వనజీవి సతీమణి జానకమ్మ, కుటుంబసభ్యులను పరామర్శించారు. రామయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని, ఆయన ఆశయాలను, కోరికలు నెరవేర్చుతామని భరోసానిచ్చారు. అనంతరం.. రామయ్య పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో శ్మశాన వాటిక వరకు అధికారులు తరలించారు. ఈ సందర్భంగా కడసారి రామయ్యను చూసేందుకు ఖమ్మం జిల్లావాసులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల నుంచి అనేకమంది సామాజికవేత్తలు తరలివచ్చారు. రామయ్య పాడెను కుటుంబ సభ్యులతో కలిసి ఖమ్మం రూరల్ తహశీల్దార్ ఈ రాంప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మోశారు. అనంతరం రెడ్డిపల్లి శ్మశాన వాటికలో రామయ్య పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు ఖననం చేశారు. అటవీ శాఖ అధికారులు నివాళులర్పించారు. అనంతరం ఖననం చేసిన ప్రాంతంలో మొక్కను నాటారు.

## టీజీపీఎస్సీకి క్షమాపణ చెప్పను

- గ్రూప్1 ఫలితాల్లో టాప్500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా ఎందుకు లేడు?
- నోటీసులు ఇవ్వడంపై ఉన్న ఫోకస్.. అభ్యర్థులను సమాధానమివ్వడంలో చూపాలి
- అన్ని ఆధారాలు చూపిస్తా.. టీజీపీఎస్సీపై నేనే పరువు నష్టం దావా వేస్తా
- బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి సంచలన కామెంట్స్

**చట్టం, హైదరాబాద్:** పూర్తి ఆధారాలతో గ్రూప్ 1 అవకతవకలు బయటపెట్టామని, టీజీపీఎస్సీకి క్షమాపణ చెప్పే ప్రసక్తేలేదని బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి అన్నారు. అవకతవకలపై ప్రశ్నలకు టీజీపీఎస్సీ సమాధానాలు చెప్పట్లేదని, నోటీసులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ అభ్యర్థులకు జవాబివ్వడంలో చూపాలని విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'టాప్ 500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా ఎందుకు లేదు? ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్లు ఎందుకిచ్చారు? మహిళ, పురుషులకు వేర్వేరు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేశారు? మొత్తం 46 సెంటర్లుంటే 2, 3 సెంటర్ల నుంచే టాపర్స్ ఎందుకు వచ్చారు?రిటైర్డ్, కాంట్రాక్టు లెక్చరర్లతో గ్రూప్ 1 పేపర్లు దిద్దిస్తారా?గ్రూప్ 1 అవకతవకలపై పోరాటం కొనసాగిస్తాం. దీనిపై న్యాయ విచారణ జరిపిస్తే.. అన్ని ఆధారాలు చూపిస్తాం. నేనే టీజీపీఎస్సీపై పరువు నష్టం దావా వేయబోతున్నా' అని రాకేశ్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు.

**రెండ్రోజుల కిందట నోటీసులు..**



బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ రెండ్రోజుల కిందట పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూపు 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని నోటీసుల్లో పేర్కొంది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీజీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పనట్లైతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తాజాగా నోటీసులపై రాకేష్ రెడ్డి స్పందించి కీలక కామెంట్స్ చేశారు. తిరిగి తాను కూడా కమిషన్‌పై పరువు నష్టం దావా వేయబోతున్నట్లు ప్రకటించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# అంబేద్కర్ ను అడుగడుగున అవమానించింది కాంగ్రెస్ : ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా పూలాంగ్ చౌరస్తాలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు స్వేచ్ఛ, సమానత్వం కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, నిరంతరం ఎన్నో సంఘర్షణాలు ఎదుర్కొంటూ తన జీవితాన్నే పణంగా పెట్టి బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన మహనీయులు డా. బి ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి భారత రాజ్యాంగ పితామహుడుగా ప్రపంచం గర్వించదగ్గ నాయకుడిగా ఎదిగిన అంబేద్కర్ ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అంబేద్కర్ ని, బడుగు బలహీన వర్గాలను పావులుగా వాడుకుంటుందని అసలు అంబేద్కర్ ని ఓడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమకు తాము భారతరత్నాలు ప్రకటించుకున్నారు. తప్పితే తన జీవితాన్నే ఈ దేశానికి అంకితం చేసిన అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వకపోగా అడుగడుగున అవమానించారని మండిపడ్డారు. బిజెపి పార్టీ చొరవతోనే అంబేద్కర్ కి భారతరత్న లభించిందని అంతే కాకుండా అంబేద్కర్ పుట్టుక నుండి మరణం వరకు జీవించిన ఐదు ప్రదేశాలను పంచ తీర్థాల పేరుతో టూరిజం స్పర్ట్ గా అభివృద్ధి చేస్తున్న ఘనత బిజెపిది అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జొన్న పంట కొనుగోలు కేంద్రము ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ రామకృష్ణారెడ్డి



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం పుల్కల్ సొసైటీలో జొన్న పంట రైతులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని పుల్కల్ సింగిల్విండో చైర్మన్ పట్లోళ్ల రామకృష్ణారెడ్డి ( భీమ్ పటేల్ ) కోరారు పుల్కల్ గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. జొన్న పంటకు మద్దతు ధర క్వింటాలకు రూ. 3.371 ప్రకటించడం జరిగిందని చైర్మన్ తెలిపారు తక్కువ ధరలతో దళారులకు అమ్ముకొని మోసపోకుండా మద్దతు ధరకే కేంద్రంలోని జొన్న పంట అమ్ముకొని మద్దతు ధరను సద్వినియోగము చేసుకోవాలని చైర్మన్ రైతులను కోరారు. ఈ జొన్న పంట మద్దతు ధర కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో చైర్మన్ తో పాటు సెక్రెటరీ సాయి ప్రకాష్ మరియు రైతులు ప్రజలు పాల్గొన్నారు

# ప్రిన్సిపాల్ ఆర్.కె.క్షీరసాగర్ కన్నుమూత



**చట్టం తానూర్ :** ఆర్.కె.క్షీరసాగర్ తెలంగాణ వాసిగా ఉంటూ ఉద్యోగరీత్యా మహారాష్ట్రలోని ఔరంగాబాద్ అంబేద్కర్ యూనివర్సిటీ విసిగా పనిచేశారు. దురదృష్టవంతగా ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఛత్రపతి సంభాజీనగర్బా బాసాహెబ్ అంబేద్కర్ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కె.క్షీరసాగర్ (81) శనివారం రాత్రి కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు, కోడలు, అల్లుడు, మనుమలు ఉన్నారు. అంత్యక్రియలుతెలంగాణ ప్రాంతవాసులు నిర్మల్ జిల్లా తానూరు మండలం కళ్యాణి గ్రామంనికి చెందినవారు ఆదివారం ఉదయం 11:30 గంటలకు ఆయన స్వగ్రామమైన తెలంగాణా రాష్ట్రంలోని కల్యాణి గ్రామంలో జరుగుతాయి. ఇండియన్ రిపబ్లికన్ పార్టీపై ఆయన చేసిన రాడికల్ పరిశోధన అత్యంత ప్రజాదరణ పొందింది. బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క 'రచన ప్రసంగాలు' పదమూడవ సంపుటాన్ని కూడా మరాఠీలోకి అనువదించి మార్గదర్శకత్వంలో చాలా మంది విద్యార్థులును వారు నేర్పిన విద్యను ఇప్పుడు పూర్వ విద్యార్థులు మంచి మంచి స్థానాల్లో ఉన్నారని కొనియాడారు డాక్టరేట్ పట్టా పొందారు. పట్టభద్రుడయ్యాడు. పదవీ విరమణ తర్వాత కూడా అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్ ద్వారా సామాజిక ఉద్యమాలు, స్కాలర్షిప్ పథకాలు అనేక ముఖ్యమైన అంశాలపై ఉపన్యాసాలు ఇచ్చారు. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీకి జాయింట్ సెక్రటరీగా కొంతకాలం పనిచేశారు. అదేవిధంగా అనేక విషయాలపై సామాజిక మధ్యమంలో శిష్ట వృత్తి యోజన నివృత్తి చేశారు ఈ నేపథ్యంలో వారి యొక్క పార్థివ దేహాన్ని మహారాష్ట్ర ఔరంగాబాద్ నుండి స్వగ్రామమైన కళ్యాణిలో అంతక్రియలు బంధుమిత్రులు, స్నేహితులు, తోటి సహచరులు, అధ్యాపకులు మధ్య బౌద్ధ సంస్కార విధి నిర్వహణలో భాగంగా అంతక్రియలు జరిగాయి.

# కోరుట్లలో జైభీమ్ జైబాపు జైసంవిధాన్ పాదయాత్ర




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పైడిమడుగు గ్రామంల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు ఆదేశాల మేరకు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ పన్నాల అంజిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల మండల కిసాన్ సెల్ బొల్లె నర్సయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గంగనర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ పుల్లూరు వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు మర్రి జనార్దన్, ఉపాధ్యక్షులు దుంపల అశోక్, యూత్ అధ్యక్షులు మ్యాకల రాకెష్,శ్రీనివాస్, ఆశిరెడ్డి రాజేశం, దొమ్మాటి నరేందర్ గౌడ్, పెద్దిసత్యం రెడ్డి, గాజర్ల కృష్ణా గౌడ్, సురేష్, మోహన్ రెడ్డి, ప్రకాష్, నరాల రాజశేఖర్, రాము గౌడ్, లక్ష్మినారాయణ, అక్షయ్, తిరుపతి గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, హనుమండ్లు, సాదిక్, బింరాజ్, గంగాధర్, వినయ్, లక్ష్మన్, నరేష్, రాజేష్, సందీప్, రంజిత్, మహేష్, అదిబ్ గ్రామ ప్రజలు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర, ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

# గంజాయి సాగు చేస్తున్న వ్యక్తులు అరెస్ట్ చేసిన సీఐ సత్యనారాయణ



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్ గల్ మండలంలో కాటేపల్లి తాండకు చెందిన ఒక ఇద్దరు వ్యక్తులు తన ఇంటి వద్ద గంజాయి సాగును చేస్తూ గంజాయి అమ్ముతున్నారని సమాచారం మేరకు అట్టి రెండు ఇళ్ళలో మరియు ఇంటి ఆవరణలో తనిఖీలు చేయగా ఒకరి ఇంటి వద్ద అతని పేరు భామన్ మధు సింగ్ తండ్రి అమర్ సింగ్ ఇంటికి పోయి చూడగా అతను పారిపోయి ఉన్నాడు అతని ఇంటి ముందు ఆవరణలో 16 గంజాయి మొక్కలను కనుగొని వాటిని పీకి వేసి స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడమైనది. మరియు రెండో ఇల్లు అయినా బర్ధ వార్ రాయిలా తండ్రి భవన్యాసింగ్ ఇతని ఇంటిలో తనిఖీ చేయగా 200 గ్రాముల ఎండు గంజాయి లభించినది మరియు ఇతని ఇంటి ఆవరణలో 46 గంజాయి మొక్కలను పెంచినవి కనుగొన్నాము ఈ గంజాయి మొక్కలు కనబడకుండా చుట్టూరా తడకలతో అల్లి పెట్టుకున్నారు ఈ గంజాయి అమ్మడం గంజాయి కలిగి ఉండడం గంజాయి మొక్కలను పెంచడం గంజాయి రవాణా చేయడం ఎక్సైజ్ చట్టరీత్యా నేరం కావున వీరిద్దరి నేరస్తులపై కేసు నమోదు చేసి బర్ధ వార్ రాయిల అనే వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేయగా కోర్టు జడ్జి నిజాంబాద్ జైలుకు 14 రోజులు రిమాండ్కు పంపించారు. పారిపోయిన వ్యక్తి మధు సింగ్ ను త్వరలో అరెస్టు చేసి కోర్టులో రిమాండ్ చేస్తామని సిఐ సత్యనారాయణ తెలిపారు ఈ గంజాయి విలువ సుమా రు లక్ష రూపాయలు ఉంటుందని చెప్పారు

# ఏమైపోయే వాళ్ళమో...! అంబేద్కర్ లేకుంటే..! ఏ చీకటి మింగనో తను వెలుగై రాకుంటే..!

- నేడు ప్రపంచవ్యాప్తంగా జయంతి వేడుకలు
- అంబేద్కర్ జయంతికి ముస్తాబైన విగ్రహాలు
- నేటి నుండి 31 వరకు నిరంతరం ఉత్సవాలు
- పల్లె పట్టణం అనే తేడా లేకుండా అన్నిచోట్ల వేడుకలు
- అంబేద్కర్ జీవిత చరిత్ర పై విశ్లేషణ

ప్రపంచ దేశాలు కీర్తిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంపై విశ్లేషణ ఏమిస్తే తీరును నీ ఋణము బాబా అంబేద్కర బహుజనుల భాస్కర నివేలేకుంటే మెం ఏమీ చేసే వాళ్ళము ఏమై పోయేవాళ్ళం అంబేద్కర్ లేకుంటే ఏ చికటి మింగోనో తనూ వెలుగై రాకుంటే మనుషులైన మేము మనువాదులు గుండెల్లో మసి మడఐ పోతిమో అంబేద్కర్ గురించి తప్పక తెలుసుకోవాల్సిన అంశాలు ఒకరి త్యాగం సమాజానికి మెరుగైన ఫలితం, నిరంతరం కృషి వల్ల తన లక్ష్యాన్ని నెరవేర్చు వచునని, పొగడ్తలకు లొంగకుండా కష్టాలకు అధైర్య పడకుండా ముందుకు సాగినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని నిరూపించిన మహా వ్యక్తి ఈ తరం యుగ పురుషుడు విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తాను జీవించిన కాలం కన్నా తాను లేని సమయంలోనే ఆయన సేవలను నేడు ప్రపంచమంతా కీర్తిస్తున్న ఒకే ఒక్కడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగడుగున ఆత్మగౌరవం కోసం పోరాటం చేసి మానవాళి అందరి హక్కుల కోసం కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. 2014 లో అంబేద్కర్ 125 సంవత్సరాల జయంతోత్సవాల సందర్భంగా ఐక్యరాజ్యసమితి శేషకేతీశ్రీం నెఅశీశ్రీముస్తవ మొ% గా ప్రకటించింది. అంబేద్కర్ చదువుకున్న అమెరికాలోని కొలంబో యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిగా నామకరణం చేసి ఆనాటి అమెరికా అధ్యక్షుడు భారక్ ఒబామా విగ్రహాన్ని ప్రారంభించారు. ఇలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ మానవుడు అయినాడు. రోజు రోజుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలన్నీ కూడా అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి కొనసాగిస్తున్నారు. కెనడా పార్లమెంట్ లో రూడా అంబేద్కర్ జయంతి వర్ధంతిలను ఇప్పటికే నిర్వహిస్తుంది. ఇటీవల అమెరికాలో ఐదు ఎకరాల స్థలంలో అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు గుడులు పడితే బిచ్చగాళ్ళు అవుతాము అదేవిధంగా గ్రంథాలయాలు మహావిద్యాలయాలు కడితే విజ్ఞానులు అవుతాము అని అంబేద్కర్ తమ విశ్లేషణలు తెలిపారు మత గ్రంథాలు మూలన పెట్టు రాజ్యాంగం చేతబట్టు అన్ని మతాల గ్రంథాలు మూర్ఖత్వాన్ని నింపివే అన్ని రకాల మత గ్రంథాలు మూడోత్వాన్ని అంటించేవి కల్పిత కథలతో కట్టు కథలతో ఊహలతో అందులోని పాత్రుదారులకు లేని మహిమలు అంటగట్టి రాజులను దేవుళ్ళుగా చేసిన ఘనత మన దేశంలో ఒక వర్గాల దోపిడీ కొనసాగుతుంది మత గురువులు మాత బోధకులు పీఠాధిపతులు అనేవారు తమను తాము జర్నించుకుంటూ ప్రజలను దోచుకుంటూ మత గ్రంథాల మూఢత్వాన్ని మూర్ఖత్వాన్ని ప్రజల మెదడులో పూర్తిగా నింపి తాళం వేశారు ఎన్నటికీ విడిపోకుండా కట్టుదిట్టమైన అంశాలు విధించారు అందులో మరల మూర్కోత్వాన్ని పోవడమే తప్ప చేయడానికి లేదు నిజమైన దేవుడని నమ్మ తమ శ్రమ ఫలితాన్ని అంతా పూజల పేరుతో యాగాల పేరుతో దర్శనాల పేరుతో జాతర్లు యాత్రల పేరుతో పుష్కరాల పేరుతో ఖర్చుపెట్టి పేదవారీగా మిగులుతున్నారు ఈ విషయాన్ని అజ్ఞానులు విజ్ఞానులై తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారుమను అనే వాడు మన ధర్మశాస్త్రము లేక మనసు మృతి అను పేరుతో ఒక గ్రంథం రాశాడు అందులో ఆ మనుషమైన దారుణమైన అంశాలు దళితుల పట్ల స్త్రీల పట్ల విధించాడు సమాజంలో వాళ్ళు అలాగే ఉండాలని తీర్మానించాడు ఇది నేటికీ పరోక్షంగా అమలులో ఉన్నది మన రాజ్యాంగాన్ని రాసుకున్నాం కానీ ప్రజాప్రతినిధులు రాజ్యాంగం ప్రకారం ఎన్నికవుతున్నారు కానీ మత ప్రతిపాదిక పైనే ప్రభుత్వాలు నడిపిస్తున్నారు ప్రజల పట్ల వివక్షతను చూపుతూ అగ్రకులాలు నిమ్న కులాల అనే పేరుతో విడదీసి విభజించి కొందరికి చదువు నిషేధమని కొందరికి చదివే హక్కు లేదని కొందరు మాత్రమే చదువుకోవాలని కొందరు మాత్రమే యుద్ధం చేయాలని కొందరు పోషణ పశుపాలన వ్యాపారులు చేయాలని కొన్ని వర్గాల వారు మాత్రం పై మూడు వర్ణాలకు సేవలు చేయడమే వారి ధర్మం అని రాసి వేల సంవత్సరాలుగా కొన్ని వర్గాలకు చదువును హక్కులను హరించాడు ఈ సమాజానికి ఈ కాలానికి పనికిరాని చర్యలు అందులోని పాత్రలు చేశాయి వాటిని లీలలుగా కొనియాడుతున్నారు అవి లీలలు కావు ఆకృత్యాలు తెలుసుకోండి ఇప్పటికైనా వాటిని చదవడం ఆచరించడం అందులో పాత్రలన్నీ దేవుళ్ళని భ్రమ పడకండి మత గ్రంథాలు చదివితే వాటి నిజమని అనుకుంటే అందులో పాత్రధారులు దేవుళ్ళని అనుకుంటే అంతకన్నా మూఢత్వం మూర్ఖత్వం మరొకటి ఉండదు. మత గ్రంథాలలోని పాత్రలు ఏ సందర్భంలో మేము దేవులమనీ చెప్పుకోలేదు కేవలం రాజులమని చెప్పుకోలేము వారు దేవుడని ఆదర్శ పురుషులని కల్పించి మనతో పూజలు జరుపుకునేటట్టుగా చేసిన ఒక వర్గం వారిది తప్ప ఇప్పటిదాకా బ్రహ్మపడి విలువైన జీవితాలను కాలాన్ని కోల్పోయారు ఇప్పటికైనా జ్ఞానసేత్రం తెచ్చుకోవాలి వాస్తవాలు గ్రహించాలి అని కొందరు దళిత బహుజన వక్తలు తమ సంభాషణలు తెలుపుతున్నారు భారత రాజ్యాంగం భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంలో ఒకటి ఔతారీక 448 అధికరణాలు 12 షెడ్యూల్ తో కూడిన గ్రంథం ఇది రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ రాష్ట్రాలు రాష్ట్రాల నిర్మాణం కేంద్ర రాష్ట్ర సంబంధాలు విధులు అధికారులు స్థానిక సంస్థలు ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వహించింది పౌరులకు భారత రాజకీయ వ్యవస్థకు సంబంధించి సూత్రికరించింది అవతారిక ప్రాథమిక హక్కులు విధులు ఆదేశిక సూత్రాల కార్యనిర్వాతలు వ్యవస్థ ప్రభుత్వం రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ప్రధానమంత్రి మండలి పార్లమెంట్ లోక్సభ రాజ్యసభ చైర్మన్ ఇలా లెక్కించబడ్డాయి భారత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు భారత ప్రధానమంత్రి గవర్నర్ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సఫారీ పాలన రాజకీయ జాతీయ లోక్సభ పార్టీలు ఎన్నికలు రాజ్యసభ భారత రాష్ట్రపతి ఎన్నికలు భారత ఉపరాష్ట్రపతి రాష్ట్ర పార్టీలు ఎన్నికల రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాష్ట్ర శాసన మండలి సంస్థ గత స్థానిక ఎన్నికలు ఈ విధమైన పకడ్బందీ వ్యవస్థతో ఏర్పాటు అయినా రాజ్యాంగం మనిషికి ప్రాధాన్యత ఇచ్చి మత గ్రంథాలతో మతానికి కేవలం ఆ గ్రంథాలలోని పాత్రలకు ఇచ్చినట్లు కాకుండా పౌరులకు ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు సామాన్యుడికి సైతం న్యాయం కలిగించిన భారత రాజ్యాంగం అన్ని విధాలుగా తిరస్కరమైన మన రాజ్యాంగము ప్రపంచంలోను అతిపెద్దదైన మన దేశం నడుచుకుంటే దేశభక్తి జరుగుతుంది దేశం సాధించగలుగుతుంది ప్రపంచంలో మనం కూడా వైజ్ఞానికంగా అడిగేస్తున్నాము అంతే కాకుండా చైనాలో ప్రపంచంలో భారీ ఎత్తైన 450 అడుగుల విగ్రహం కడుతున్నారు ఏప్రిల్ 14 న ప్రపంచవ్యాప్తంగా 134 వ జయంతి వేడుకలను జరుపుకుంటున్న సందర్భంగా ఆయన పోషించిన పాత్రల గురించి చిన్న విశ్లేషణ. జీవన చరిత్ర చిత్రం..తల్లి దండ్రులు తల్లి భీమాబాయి సక్పాల్, తండ్రి రాంజీ మాలోజీ సక్పాల్ బ్రిటీష్ ఆర్మీలో సుబేదార్ గా పని చేసేవారు. వీరి స్వంత గ్రామం అంబెవాడ గ్రామం, రత్నగిరి జిల్లా, మహారాష్ట్రజననం 14 ఏప్రిల్ 1891 ప్రాంతం మావ్, సెంట్రల్ ప్రావిన్స్ ప్రస్తుత మధ్య ప్రదేశ్ రాంజీ సర్పాల్ ఉద్యోగం చేస్తున్న ప్రాంతం వివాహం. రమాబాయి అంబేద్కర్ 1906 లో వివాహం జరిగింది, ఆయన ప్రతి విజయంలో పూర్తి సహకారం అందించారు. తాను చిరిగిన దుస్తులు ధరిస్తూ కూడా చాబాసాహెబ్ చదువుకు, ఆయన చేసే కార్యక్రమాలకు ఏనాడూ ఆటంకం కాలేదు.. వివరికి రక్త హీనతతో 1935 సంవత్సరంలో చనిపోయారు. రెండవ వివాహంగా సవిత అంబేద్కర్ను చేసుకున్నారు. అసలు పేరు శారద కబీర్, రాజ్యాంగ రచన సమయంలో నిద్రలేమి, కాళ్ళలో కండరాల సమస్య వలన దెబ్బ తిన్న ఆరోగ్యాన్ని దగ్గర ఉండి చూసుకోవడం కోసం 15 ఏప్రిల్ 1948 న వివాహం చేసుకున్నారు. రాజకీయ పరిస్థితులపై, తన అనుచరులు అనుకున్న వారి వ్యవహర శైలి వలన తీవ్రమైన మానసిక పత్తిడిని అనుభవించారు. నిద్రలేమి, మానసిక వత్తిడి వలన కలిగిన తీవ్రమైన. మధుమేహ వ్యాధితో బాధ పడ్డారు. బాబాసాహెబ్ తనజీవిత కాలంలో 20000 పుస్తకాలు సేకరించారు.. అమెరికా నుండి తిరిగి వచ్చే సమయంలో ఆయన పుస్తకాలు తీసుకొస్తున్న నౌకను జర్మనీ సబ్మెరైన్ దాడి చేసి ముంచేయడంతో దాదాపు 6000 పుస్తకాలు. పోగొట్టుకున్నారు.. ఆ సమయంలో బాబాసాహెబ్ చాలా బాధ పడ్డారు.

***భీమ్రావు అంబేద్కర్ బహు భాష కోవిదుడు.***

తెలిసిన బాషలు 9 భాషల్లో బాబాసాహబ్ పూర్తి ప్రావిన్యత కలిగి ఉన్నారు. మరాఠీ, హిందీ, ఇంగ్లీషు గుజరాతీ, పాళీ ( పాళీ వ్యాకరణం మరియు నిఘంటువు కూడా రాసారు), సంస్కృతం, జర్మన్, పార్శీ ఫ్రెంచ్బా బాసాహెబ్ ఉద్యమ



జీవితం బాబాసాహెబ్ స్థాపించిన ఉద్యమ సంస్థలు బహిష్కృత హితకారిణి సభ: జులై 20, 1924 2. సమత సైనిక్ దళ్ మార్చి 13, 1927 బాబాసాహెబ్ స్థాపించిన రాజకీయ సంస్థలు 1. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఆగస్టు 16, 1936 2. షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ (రాజఖీ జులై 19, 1942 రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అక్టోబరు 3, 1957 (బాబాసాహెబ్ అనారోగ్యం కారణంగా ఆయన తదనంతరం నెలకొల్పబడింది) బాబాసాహెబ్ స్థాపించిన విద్యా సంస్థలు 1. డిప్రెస్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ సొసైటీ. జూన్ 14, 1928 2. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ జూలై 08, 1945 3. సిద్ధార్థ్ కాలేజి, ముంబై జూన్ 20, 1946 4. మిళింద్ కాలేజ్, ఔరంగాబాద్ జూన్ 01, 1950 5. సమతా సైనిక్ దళ్ ఏర్పాటు,బావాసాహెబ్ స్థాపించిన ధార్మిక సంస్థ 1. బుద్దిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా మే 4, 1955 బాబాసాహెబ్ నాయకత్వం వహించిన కొన్ని ముఖ్య ఉద్యమాలు మహద్ చెరువు ఉద్యమం 20, 03, 1927 మొహాళీ (ములేల) తిరుగుబాటు 12/2/1939 అంబాదేవీ మందిరం ఆందోళన 26/7/1927 పూడే కౌన్సిల్ ఉద్యమం 4/6/1946 పార్వతీ ఆలయ ఉద్యమం 22/9/1929 నాగపూర్ ఆందోళన 3/9/1946 కాలారామ్ ఆలయ ఆందోళన 2/3/1930 లక్నో ఉద్యమం 2/3/1947 ముఖేడ్ ఉద్యమం 23/9/1931 అంబేద్కర్ ఏర్పాటు చేసిన విద్య సంస్థలు ప్రతి వ్యక్తికి విద్య ద్వారానే జ్ఞానం వస్తుంది జ్ఞానం ద్వారానే సమాజానికి ఉపయోగపడతామని గ్రహించిన ఆయన దాతలు సహకారంతో విద్యాసంస్థలు ఏర్పాటు చేశారు. ఔరంగాబాద్ లో మిలియన్ యూనివర్సిటీ నేటికీ గొప్ప చరిత్ర కలిగింది. మిగిలింది యూనివర్సిటీలో సుఖదేవ్ తోరత్ ప్రతిష్ఠాత్మకమైన యు జి సి చైర్మన్గా పని చేశారు. చదివిన బాబాసాహెబ్ స్థాపించిన పత్రికలు మూక్ నాయక్ జనవరి 31, 1920, బహిష్కాత భారత్ ఏప్రిల్ 3, 1927, సమత జూన్ 29, 1928, జనత నవంబరు 24, 1930, ప్రభుద్ధ భారత్ ఫిబ్రవరి 4, 1956 బాబాసాహెబ్ ప్రత్యేకతలు దక్కిన గౌరవాలు బాబాసాహెబ్ తన జీవిత కాలంలో 527 ప్రసంగాలు చేసారు., ప్రతి ప్రసంగం అత్యంత ప్రభావితం. చేయగలిగేవే.. లండన్ యూనివర్సిటీ లైబ్రరీలో ఉన్న పుస్తకాలు మొత్తం చదివి అవపోసన పట్టిన ఒకే ఒక్కరు బాబాసాహెబ్, ప్రపంచంలో అత్యధిక విగ్రహాలు గల ప్రజా నాయకుడు వాబాసాహెబ్ప్ర పంచ చరిత్రలో అత్యంత ప్రభావశీలురైన 5 గురు మేదావులలో బావాసాహెబ్ ఒకరు. లండన్ విశ్వవిద్యాలయంలో తన ఎనిమిదేళ్ళని మూడు సంవత్సరాలలో పూర్తి చేసిన అత్యంత మేధావి. తన ప్రమేయం లేదు కాబట్టి హిందూమతంలో పుట్టాను గానీ హిందూమతంలో మాత్రం చావను అని ఆయన బౌద్ధం తీసుకుంటే, మరో ఆలోచన లేకుండా 5 లక్షల నుంది. బౌద్ధం తీసుకున్నారు.. ఇంతటి అభిమానం ఇంకే నాయకుడు పొంది ఉండడు.

**రాజ గృహ సొంత లైబ్రరీ ఏర్పాటు...!**

తన వద్ద ఉన్న పుస్తకాల కోసం ఏకంగా మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించు లైబ్రరీగా మార్చారు.. అంబేద్కర్ గారు బ్రతికి ఉన్న కాలానికి ప్రపంచ దేశాల్లో సొంత లైబ్రరీ కలిగిన వ్యక్తిగా పేరుపొందారు. లైబ్రరీడి రాజా గృహాన్ని నామకరణం చేశారు అమితంగా పుస్తకాలు ప్రేమించే ఆయన లండన్ లైబ్రరీ చూసి అలాంటిదే నిర్మించుకున్నారు.. అరుదైన గౌరవాలు .. భారత రత్న ప్రపంచ మేధానికి స్వతం



త్రం వచ్చిన 43 ఏళ్ళకు గానీ గుర్తించలేకపోయింది కులం రోగంతో కొట్టుకుంటున్న భారత ప్రభుత్వం, కొలంబియా యూనివర్సిటీ ప్రకారం ప్రపంచంలో అత్యంత ప్రభావశీలుడైన నాయకుడు. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రకారం విశ్వంలోనే అతిగొప్ప ఉద్యమ నిర్మాత. 2014 సంవత్సరంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 125 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొనివరల్డ్ ఆఫ్ నాలెడ్జ్ ప్రకటించింది. బాబాసాహెబ్ గురించి బయటకు కొందరు మనువాదులు తెలియకుండా రాయబడుతున్న అంశాలు బాబాసాహెబ్ ను నవ భారత నిర్మాతగా, భారతదేశ చరిత్రలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన ఒక అత్యంత ప్రభావశీలుడైన నాయకునిగా గుర్తిస్తుంటే, భారతదేశంలో. మాత్రం ఆయనను ఒక కులానికి నాయకునిగా, ఒక వర్గానికి నాయకుడిగా చూస్తోంది,, సంఘ విద్రోహులు బాజాసాహెబ్ అందరి నాయకుడు అంటూనే ఆయన గొప్పదనం తెలియజేయకుండా కేవలం ఆయనను రాజ్యాంగ రచయితగా మాత్రమే పరిమితం చేసి, హిందూ మత ఉద్ధారకునగా ప్రచారం చేస్తూ హిందూ ఓటు బ్యాంకు పెంచుకోవాలని కుట్ర పన్నుతోంది. ఇది బాబాసాహెబ్ ఆలోచన విధానాన్ని పూర్తిగా తుడిచి పెట్టే కుట్ర.. ఇలాంటి సమయంలో బాబాసాహెబ్ నిజమైన గొప్పతనాన్ని తెలుసుకోకపోతే, మనువాద సక్రీకరణలే చరిత్రగా మారే ప్రమాదం ఉంది.. మన భావితరాలను ఈ షక్రీకరణల నుండి కాపాడుకోకపోతే.. అంబేద్కరిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టినవారం అవుతాం.. వివిధ రంగాల్లో బాబాసాహెబ్ కృషి గొప్పతనాలు వాటి ఫలితాలు. బాబాసాహెబ్ మహిళా హక్కులు హిందూకోడ్ బిల్లు మహిళల విద్య ఆర్థిక సమానత్వం కోసం (హిందువులు తీవ్రంగా వ్యతిరేకించినందున పార్లమెంటు నిరాకరించడంతో బాబాసాహెబ్ మహిళా హక్కుల కోసం మంత్రి పదవి వదిలేసారు ) బాబాసాహెబ్ తన జీవిత కాలంలో నిర్వహించిన బాధ్యతలు ఒక గొప్ప సామాజిక శాస్త్రవేత్త... ఒక ప్రఖ్యాత న్యాయకోవిదుడు.. ఒక విశిష్టమైన చరిత్రకారుడు... ఒక ప్రతిష్ఠాత్మక ఆర్థిక శాస్త్రవేత్త.... ఒక అద్భుతమైన రచయిత.. ఒక తిరుగులేని ఉద్యమకారుడు.. ప్రజలను కట్టిపడేయగల వక్త... ప్రపంచంలో మరెవరూ చదవలేనన్ని, డిగ్రీలను అందుకున్న ప్రపంచ మేధావి.. మూడు డాక్టరేట్లు పొందిన నాయకుడు. భారత రాజ్యాంగ నిర్మాత... అన్నిటికంటే ముఖ్యంగా ఒక మానవతావాది, స్వేచ్ఛ, సమానత్వ స్థాపన కోసం, తపన పడ్డ, సామాజిక విప్లవకారుడు... భారత భూమిపై నడయాడిన ఒక... "గ్రేటెస్ట్ ఇండియన్" "జీవితం సుదీర్ఘంగా ఉండాల్సిన అవసరం లేదు.. గొప్పగా ఉండాలని" బాబాసాహెబ్ చెప్పిన మాటలు ఆయనకే వర్తించాయి.. భారతదేశ సామాజిక ఉద్యమ పితామహుడు, ప్రపంచ మేధావి, నిజమైన ప్రజా నాయ కుడు బాబాసాహెబ్ కు ఆయన 134 వ జయంతి సందర్భంగా హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుందాం... ఇంకా కొన్ని ఉద్యమాలు, కుటుంబ పరమైన ఇబ్బందులు ఆయన త్యాగాల గురించి చెప్పుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం 134వ అంబేద్కర్ జయంతి శుభ సందర్భంగా దేశంలోనే కాకుండా రాష్ట్రంలో ప్రతి జిల్లా మండల గ్రామాలలో ఉన్న విగ్రహాలు నూతనంగా కలర్లు వేసి గద్దెలను శుభ్రపరిచి అంబేద్కర్ విగ్రహాలను రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో సుందరీకరించారు అదేవిధంగ ఈ నేల 14 నుండి 31 వరకు డా భీమ్రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తారు

**గౌతమ్ అబ్బువార్ (సీనియర్ జర్నలిస్ట్ వ్యాఖ్యాత, రిథమిస్ట్ ఆర్టిస్ట్) 9441422270**

# విడిసి ఆగడాలు మితి మీరుతున్నాయి




చట్టం ఆర్మూర్:విడిసి ఆగడాలు మితి మీరుతున్నాయని నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై జరిగిన ఘటనను ఉద్దేశించి సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడి, ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం అన్యాయమన్నారు. నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తాళ్ల రాంపూర్ లో జరిగిన ఘటనకు నిరసనగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఈ నెల 15,16 తేదీల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు వెల్లడించారు. విడిసి ఆగడాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నారు. విడిసిల ఆగడలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పెద్ది వెంకట్రాములు, పైళ్ళ ఆశయ్య, బుర్రి ప్రసాద్, బుడుత రవీందర్, వీ.వెంకటేశ్వర్లు, ఆర్మూర్ డివిజన్ సిపిఎం కార్యదర్శి వెంకటేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శంకర్ గౌడ్, డివిజన్ సభ్యులు కుతాడి ఎల్లయ్య, సాయిలు, కొండ గంగాధర్, ఏశాల గంగాధర్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా కమిటీ సభ్యులు జంగం గంగాధర్, బొర్ర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుడితో ఉమ్మడి జిల్లా సమస్యలపై చర్చించిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ ఉమ్మడి జిల్లా సమస్యలపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, పిఎసి కన్వీనర్ షబ్బీర్ అలీలతో ఆదివారం రోజు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోని ప్రధాన సమస్యలపై ఈ సందర్భంగా వారు చర్చించినట్లు సమాచారం. సోమవారం జిల్లా పర్యటనకు రానున్న ఇన్చార్జి మంత్రి స్థానిక సమస్యలపై ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లాలో సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విజయవంతంగా గావ్‌బస్తీ చలో అభియాన్



**(చట్టం / నిజామాబాద్ ప్రతినిధి :** గావ్/ బస్తి చలో అభినయ్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో గల ధర్మారం గ్రామంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ఆధ్వర్యం లో భారత రాజ్యాంగ నిర్మాత బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూల మాల వేయడం జరిగింది, దళిత వాడలో ఊరేగింపు చేసి బిజెపి సంక్షేమలోని పథకాల గురించి ప్రజలకి తెలియజేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం దళిత వాడలో సహపంక్తి భోజనం చేస్తూ వారికి బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గెంటే శ్రీనివాస్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్, దళిత మోర్చ కన్వీనర్ కోటేష్, మండల యువ మోర్చ కన్వీనర్ మోస్ర సాయి కుమార్, బూతు అధ్యక్షులు బండ అభిలాష్, రాకేష్, కుర్నపల్లి శంకర్, గంగాధర్, నాయకులు దేరడి నాగేష్, రఘు, అనుపమ్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



**చట్టం, భైంసా :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ఎంతో మేలు చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి తెలిపారు. ఆదివారం భైంసాలోని తన నివాసంలో దేగాంలో ఎగ్గం గ్రామాలకు చెందిన సాయవ్వ, లక్ష్మీలకు సీఎంఆర్ చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా విట్టల్ రెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఆదుకోవబడుతున్నాయని దీనివల్ల వారికి కొత్త ఆశ కలుగుతోందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సూర్యం, తానూర్ మాజీ జెడ్పీటీసీ బలే రావు తదితరులు పాల్గొన్నారు.

# కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- నూకలమర్రి, వట్టెముల, ఫాజులు నగర్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభం
- మహిళా సమైక్యకు 30 లక్షలతో బస్సు మంజూరు



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, వట్టెంలా, ఫాజులు నగర్ గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి కింద ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు.. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్ట పోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు.. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడం కోసం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 600 కొట్లు పై చిలుకు బ్యాంక్ లింకజ్ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో మొదటి విడతలో మహిళా సమైక్య సంఘాలకు బస్సు మంజూరు చేస్తే వేములవాడ రూరల్ మండల మహిళా సమైక్యకు 30 లక్షలతో బస్సు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..మహిళలు ముందుకు వస్తె రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం అన్నారు..రాజీవ్ యువ కిరణాలు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు..

## బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన ఎం.నిఖిత



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పెద్దెముల్ మండలం మన్నాన్ పల్లి గ్రామానికి చెందిన యువతి బాక్సింగ్ లో రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. 7వ యూత్ అండర్ 19 పురుషుల, మహిళల బాక్సింగ్ రాష్ట్ర స్థాయి ఎంపిక దాసడి విజయ్ బాక్సింగ్ అకాడమీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లాలాపేట్ లోగల ప్రొఫెసర్ జయశంకర్ మున్సిపల్ స్టేడియంలో 11,12వ తేదీలలో జరిగాయి. అండర్ _19 మహిళల కేటగిరి 45 _48 కేజీల విభాగంలో జిల్లాకు చెందిన మూడావత్ .నిఖిత గోల్డ్ మెడల్ అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా యువతీ తల్లిదండ్రులు దేవి బాయి విటల్ నాయక్ లతో పాటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నార్సింగి లోని గిరిజన గురుకులంలో విద్యాభ్యాసం కొనసాగిస్తుంది.

## బీ, ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన లోలం సత్యనారాయణ



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మండల బిజెపి అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాజీ అధ్యక్షులు నాయుడు రాజన్న శుద్ధి చేశారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ 14 ఏప్రిల్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా విగ్రహాన్ని శుద్ధిచేసి పూలమాల వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తీర్మానపల్లి బిజెపి కార్యవర్గ సభ్యులు రాజు ప్రభాకర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై బీమ్ జై సంవిదాన్ పాదయాత్ర...



**చట్టం; శంకరపట్నం :** శంకరపట్నం మండలంలో ఆదివారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేశారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు శంకరపట్నం మండలంలోని మొలంగూర్, చింతలపల్లి, రాజాపూర్, ముత్తారం, మక్త గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాదయాత్రగా బయలుదేరి ప్రజల సమస్యలు వింటూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేశారు. ఆయా గ్రామాల కూడల్లో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అసెంబ్లీ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ మండల కోఆర్డినేటర్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుఖ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా దాసరపు పవన్



**చట్టం:శంకపట్నం :** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా దాసారపు పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మొల్గూరి రమేష్, ఉపాధ్యక్షులు కాలేశి కరుణాకర్, కోరపెల్లి శివప్రసాద్, కాసర్ల ప్రభాస్, కోశాధికారి కనకం సాయి కుమార్, జాయింట్ కోశాధికారి గాజుల సుదర్శన్, ముఖ్య సలహాదారులు మోరె శ్రీనివాస్, ఆకునూరి మహేందర్, గౌరవ సలహాదారులు మోరె సతీష్, మోరె గణేష్, దాసారపు నరేందర్, గాజుల రమేష్, మోరే పోచయ్య, సంఘం సభ్యులను ఎన్నుకున్నారు.

## కేసీఆర్ పాలనను కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు

- బిఆర్ఎస్ రజతోత్సవ సభకు దళితబంధు లబ్ధిదారుల 2 లక్షల విరాళం
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



**చట్టం రామగుండం :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభ కోసం దళిత బంధు లబ్దిదారులు తమ సొంత డబ్బులు పార్టీకి 2 లక్షలు విరాళం జిల్లా పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ కి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ... కెసిఆర్ మళ్లీ సియంగా రావాలని స్వచ్ఛందంగా ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో సకల వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. దళితులు జీవితాల్లో వెలుగులు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళితబంధు పథకం అమలు చేసిన ఘనత తొలి సిఎం కేసీఆర్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, నాయకులు నీరటీ శ్రీనివాస్. చింటూ, శ్రవణ్, కొర్రీ ఓదెలు.కోడి రామకృష్ణ. అయిత నాగరాజు. రొడ్డ లక్ష్మి. శాంతలక్ష్మి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరాలు



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ బిచ్కుంద విద్యార్థులచే పుల్కల్ , పెద్ద దేవాడ గ్రామాలలో గత వారం రోజులుగా కొనసాగుతున్న జాతీయ సేవా పతక ప్రత్యేక శిబిరాలు నేటితో ముగియనున్న సందర్భంగా ముగింపు సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె.అశోక్ అధ్యక్షత వహించి గత వారం రోజులుగా కొనసాగుతున్న ప్రత్యేక శిబిరాలలో విద్యార్థులు నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలు మరియు అవగాహణ కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం విధ్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ వారం రోజులపాటు జరిగిన కార్యక్రమాలు విజయవంతం కావడానికి కృషి చేసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను మరియు వాలంటీర్లను అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి వెంకటేశం, వై సంజీవరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ టి.హనుమన్లు, బాలరాజ్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## శాంతినగర్ కాలనీలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్ :** పెద్ద అంబర్పేట్ 4వ వార్డు లోని శాంతినగర్ కాలనీలో క్రైస్తవులు మట్టల ఆదివారాన్ని ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు, యూత్ సభ్యులు ఈత మట్టలను ప్రత్యేకంగా రకరకాల పూలతో అలంకరించి చర్చి నుంచి బయలుదేరి కాలనీ మొత్తం ఊరేగింపుగా తిరుగుతూ దేవుని స్తుతిస్తూ, పాటలు పాడుతూ దేవుని మహిమ పరిచి తిరిగి చర్చికి చేరుకున్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యువతి, యువకులు ప్రత్యేక గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా పాస్టర్ సిల్వధర్ ఏసుక్రీస్తు పునరుద్దానం గురించి వివరించారు. ఏసుక్రీస్తు పునరుత్థాన పండుగను (ఈస్టర్) పురస్కరించుకుని ఆయన అనుభవించిన శ్రమదినాలకు గుర్తుగా 40 రోజులపాటు క్రైస్తవులంతా ఉపవాసంలోను, దానధర్మంలోను పాల్గొంటారన్నారు. యేసుక్రీస్తు యెరుషలేములోకి ప్రవేశించిన రోజున మట్టలను అలంకరించి ఆయనకు స్వాగతం పలుకుతారని, ఈ నేపథ్యంలో మట్టల ఆదివారం నిర్వహిస్తారని పాస్టర్ సిల్వధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సామేల్, ఎలీషా రాజు, డొమినిక్, మల్కన్న, సిహెచ్. రమేష్, మల్లయ్య, దినకర్, నాగరాజు, దేవదాసు, జాకోబ్, రమేష్, అమృత, ఫ్రూటీ, శోభ, లీల, సండే స్కూల్ పిల్లలు, యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఇబ్బంది పెట్టిన జేఎల్ఎం షాపింగ్ మాల్ పై చర్యలు తీసుకోవాలి

- చీరలు ఇస్తామని చెప్పి మహిళలపై దాడి చేయించడం సరియైనదేనా...?
- జేఎల్ఎం షాపింగ్ మాల్ ఇష్ట రాజ్యం...?
- సల్ప లాఠీచార్జ్ చేసిన పోలీసుల వీడియో వైరల్




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల నాలుగవ తేదీన జేఎల్ఎం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో మహిళను ఇబ్బందులకు గురిచేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళలు తెలిపిన వివరాల ప్రకారం... షాపింగ్ మాల్ దగ్గర తొమ్మిది రూపాయలకే చీర ఇస్తామని చెప్పి మహిళలందరు ఆఫర్ కోసం వస్తే షాపింగ్ మాల్ దగ్గర నుండి గ్రౌండ్లో చీరల పంపిణీ చేస్తారని చెప్పి షాపింగ్ మాల్ నుండి ఓ గ్రౌండ్ లోకి పంపించి మహిళలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని మహిళలు ఆరోపించారు. గ్రౌండ్లో ఉన్న మహిళలకు చీరలు సరిపోక మహిళలను స్వల్పంగా కొట్టించడం ఎంతవరకు సరి అయిందని సంబంధిత అధికారులు ఆలోచించాలన్నారు. మహిళలు ఇతరులకు చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిన ఆలస్యంగా ఈ సంఘటన వెలుగులోకి రావడం జరిగింది. జేఎల్ఎం షాపింగ్ మాల్ మహిళలకు ఇచ్చిన ఆఫర్ ను ఎందుకు తిరస్కరించారో అర్థం కావడంలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మహిళలపై స్వల్పంగా దాడితో ఇబ్బందులకు గురిచేసిన షాపింగ్ మాల్ పై తగిన చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు.

## అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు.. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం, బిచ్కుంద మండలం. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొడ్ల కవిత ప్రభాకర్ రెడ్డి. చైర్ పర్సన్ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఈరోజు ఏప్రిల్ 14న జరుపుకుంటున్నాము. బాబా సాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న ఒక పేద కుటుంబంలో జన్మించారు. ఈ ఏడాది అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు జరుపుకుంటున్నాం. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి న్యాయ మంత్రి దేశానికి మరియు అట్టడుగు వర్గాలకు చేసిన సేవలకు గాను భారత దేశ ప్రభుత్వం 1990లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'ను ప్రదానం చేశారు. డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, నేటికీ ఆయన ఉత్తేజపరిచే విలువైన ఆలోచనలను మనం ఆచరిస్తున్నామన్నారు.

## ప్రజా కళాకారులపై ప్రతిఘటించండి : దుడ్డు గంగాధర్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి ::** మాక్లూర్ మండలం ఓడాట్పల్లి గ్రామంలో కానూరి వెంకటేశ్వర్ తాత 10వ వర్ధంతి అరుణోదయ సంస్కృతి సమైక్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణోదయ సంస్కృతి సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ ప్రజా కళాకారులపై, ప్రజా రచయితలపై, మేధావుల పై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలని అన్నారు. అరుణోదయ వ్యవస్థాపకులు విప్లవ కళారంగా రథసారధి ప్రజా కళరంగా మహా శిఖరం అరుణోదయ వ్యవస్థాపకుడు కామ్రేడ్ కానూరి తాత జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశాడని గుర్తు చేశారు. అరుణోదయ సంస్కృతి సమాఖ్య అభివృద్ధి చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాడని అన్నాడు. కళ కళ కోసం కాదునీ కళ పేద ప్రజల కోసం ఉండాలని భావించి ప్రజా సమస్యలపై అంతులేని పాటలు రాసి పాడారని ఒగ్గు కథ బుర్రకథ జానపద జానపద కథల ద్వారా ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నాటికలు ప్రదర్శనలు అనేకం చేశాడని అన్నారు. పాట పాలకుల వైపు కాకుండా ప్రజల వైపు ఉండాలని కానూరి జీవితం నేటికీ తరం కవులు కళాకారులకు ఆదర్శనీయం అని అన్నారు. మహత్తర శ్రీకాకుళం గోదావరి లోయ తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక పాటలు రాసి ప్రజలను చైతన్యవంతం చేశాడని కళాకారులు విష సంస్కృతికళకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మహేష్, నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్జన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చట్టం మెదక్ ప్రతినిధి :** సర్జన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. ఆదివారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని సర్జన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత వైద్యాధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని , రోగుల సంఖ్య పెరగాలని అన్నారు. పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, లేబర్ రూమ్ లో సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు.
తనిఖీలో కలెక్టర్ వెంట, ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఘాతంతో కాడెద్దు మృతి



**చట్టం, ముధోల్ :** ముధోల్ మండలంలో శనివారం సింగొల్ల రవికి చెందిన కాడెద్దు ప్రమాదవశత్తు విద్యుత్ ఘాతానికి మృతి చెందింది తమ పంట పొలంలో ఉన్న పచ్చని పంటను వేయటానికి వెళ్లి అక్కడ విద్యుత్ ఉండడంతో నేరుగా ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ తీగలకు తగిలి అక్కడక్కడ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాడెద్దు మృతికి గల కారణం విద్యుత్ అధికారులు నిర్లక్ష్యమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు పంట పొలంలో ట్రాన్స్ఫార్మర్ను తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయగా భద్రతా చర్యలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు తోపాటు గ్రామస్తులు విద్యుత్ అధికారులపై మండిపడ్డారు కాడెద్ద విలువ రూ.85,000 ఉంటుందని రైతు పేర్కొన్నారు. ఇది ఆయనకు ఆర్థికంగా భారీ నష్టం. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి, ప్రమాదానికి కారణమైన బాధ్యత వహించాల్సిన వారిపై చర్యలు తీసుకోవడం అవసరం. అలాగే, రైతుకి నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, స్థానిక రైతులు డిమాండ్ జరిగింది ఆనంగాళ్లు కష్టపడి రైతు వారికి ఎప్పుడు కష్ట కాలమే అంటూ ఇటువంటి ఘటనలు పునరుద్ధం కాకుండా చూడాలని గ్రామస్తులు తమ తమ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఎక్కడెక్కడ ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయో గుర్తించి, మరమ్మత్తుల పని తక్షణమే ప్రారంభించాలి. అని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు హెచ్చరించారు.

## పాఠశాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ భాషిత పాఠశాలలో పి పి త్రీ ఐదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సాంస్కృత కార్యక్రమాలతో ఆలరించారు. అనంతరం కరస్పాండెంట్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా యందు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలాంకరణ. మరియు కలెక్టరేట్ మెదక్ కార్యాలయంలో సభ నిర్వహించబడును. అని అన్నారు. జిల్లాలోని గౌరవ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు, అంబేద్కర్ వాధులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 135 వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పెంచిన వంట గ్యాస్. పెట్రోల్ డీజిల్. ధరలు వెంటనే తగ్గించాలి. సిపిఎం డిమాండ్



**చట్టం జుక్కల్;** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్. సిలిండర్ పై 50 రూపాయల పెంచడం దారుణం అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ విమర్శించారు. దీనివల్ల ఉజ్వల పథకం లబ్ధిదారులు సాధారణ వినియోగదారులతోపాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలు ఉపసంహరించుకునే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని సురేష్ గొండ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అన్ని రకాల. సరుకులు. వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. అధికారంలో వచ్చినప్పటి నుండి గ్యాస్ సిలిండర్ ధర. పెట్రోల్ డీజిల్ ధరలు. విపరీతంగా పెంచినది అని అన్నారు. 2014 బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ సిలిండర్ ధర 450 రూపాయలు ఉండేదని ఇప్పుడు బిజెపి వచ్చిన తర్వాత వేయి రూపాయల కి గ్యాస్ సిలిండర్ ధర పెంచడం చాలా దారుణమైన విషయం అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం. గ్యాస్ సిలిండర్. పెట్రోల్. డీజిల్. ధరలతో పాటు. నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే ప్రజలు పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగ పోరాటాలు చేయవలసిన అవసరం వస్తుందని సురేష్ గొండ. కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## అంబేద్కర్ 135 జయంతోత్సవాన్ని విజయవంతం చేయండి



**చట్టం రామగుండం :** రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కోఆర్డినేషన్ లో ఈనెల 14వ తేదీన గోదావరి ఖని పట్టణంలో నిర్వహించే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు, గోదావరిఖని పట్టణంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ సమీపనగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పాత్రికేయులతో మాట్లాడారు, ఈనెల 14న సోమవారం ఉదయం 10 గంటలకు గోదావరిఖని పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ సమీపానగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపల్లిసతీష్ మాట్లాడారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు, కొంకటి లక్ష్మీనారాయణ, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ జె.అరుణ గోదావరిఖని ఏసిపి, మడత రమేష్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, విశిష్ట అతిథులుగా మాజీ శాసనసభ్యులు, కోరు కంటి చందర్, సోమారం సత్యనారాయణ, కాసిపేట లింగయ్య, మాజీ మేయర్లు, డాక్టర్ బంగి అనిల్ కుమార్, జాలి రాజమణి తో పాటు మాజీ కార్పొరేటర్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ రాష్ట్ర కమిటీ నాయకులు దళిత సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, అంబేద్కర్ భవనిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎక్కిరాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావుకు ఘన నివాళులు



**చట్టం రామగుండం :** గోదావరిఖని బస్టాండ్ ఎదుట అజాతశత్రువు, అందరివాడు, మంథని ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఏం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆయన స్మృతిని స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్ర రాజకీయాలలో అపూర్వ ముద్ర వేసిన మహనీయుడు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన సుపరిచిత నాయకుడు. ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి. మంథని, గోదావరిఖని ప్రజల హృదయాలలో ఆయన అమరుడై ఉన్నారు. ఇటువంటి మహనీయుని స్మరణ మనకు గొప్ప గౌరవం." అని పేర్కొన్నారు. వర్ధంతి కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని, మాలలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు.

## డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం / పరకాల ;** భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆదివారం గీసుకొండ మండల కేంద్రంలో కీర్తిశేషులు తుప్పరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుప్పరి వికాస్ ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం గీసుకొండ అంబేద్కర్ సంగం అధ్యక్షులు దౌడు అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహనేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.

## యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**చట్టం/హనుమకొండ :** యూపీఎస్సీ ద్వారా నిర్వహిస్తున్న సీడీఎస్, ఎన్డీఏ, ఎన్ఏ పరీక్షలను నిర్వహిస్తున్న హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం సందర్శించారు. ఈ పరీక్షా కేంద్రంలో పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు పరీక్ష రాస్తుండగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకరి జ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ..



**చట్టం / పరకాల ;** దామెర మండలం పసరగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కౌటం మోహన్ కుమారుడు అయాన్ష్ (8 సం"లు) అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతిచెందగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అయాన్ష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన గజ్జి చిరంజీవి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలను ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్

- మహనీయుల పోరాటం మరువలేనిది- గుడాల నాగరాజు తహసిల్దార్



హనుమకొండ జిల్లా లో ఈరోజు ఉదయం మహనీయుల స్మరణలో మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహనీయుల సంస్మరణ లో మార్నింగ్ వాక్ కార్యక్రమ సమన్వయకులు అనురాధ అస్నాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ పుట్టుకతో మానవులందరూ సమానులే అని ప్రతి మనిషికి ఒకే విలువ ఉండాలని తమ జీవితాన్ని ధార పోసి దేశ చరిత్ర గతిని మార్చిన మహనీయులను స్మరించుకుని ఆ స్ఫూర్తితో కొనసాగాలనే సంకల్పంతో ఈ మార్నింగ్ వాక్ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు.మార్నింగ్ వాక్ ను అమరవీరుల స్థూపం నుండి ప్రారంభించిన వరంగల్ కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ భాధ్యతలు నిర్వర్తిస్తూ హక్కులకై పోరాడినప్పుడు ,మహనీయుల ఆశయాలను ఇంట్లో సమాజంలో ఆచరించినప్పుడే వారికి నిజమైన గౌరవం దక్కుతుందని అన్నారు. సుదీర్ఘంగా కొనసాగిన సంస్కరణ స్వాతంత్ర్య ఉద్యమాల ప్రజల ఆకాంక్షల రూపం భారత రాజ్యాంగమని పేర్కొన్నారు. నడికుడ మండల తహసిల్దార్ గుడాల నాగరాజు మాట్లాడుతూ దేశంలో సాంఘిక, ఆర్థిక, విద్యా, పాలనా సంస్కరణలు మహనీయుల పోరాట ఫలితమని అన్నారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల తాహసిల్దార్ గుడాల నాగరాజు,చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మరియు టి ఎన్ జి ఓ టి,జీవో నాయకులు పాల్గొన్నారు.

# రైతే రారాజు అనేది ఆనాడు

- రైతు బేజారు అవుతుండు ఈనాడు
- ఎకరాకు పెట్టుబడి 42,000 అవుతుంది
- ఎకరాకు పంట దిగుబడి 40 వేలే వస్తుంది
- ఎలా పోషించేది కుటుంబాన్ని పిల్లలను
- దిగులు పడుతున్నారు గుంటూరు పల్లె రైతులు



**చట్టం రామగుండం :** పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామంలో ఉండే రైతులు మహిళా రైతులు తమ పొలాలలో వరి పంట నారు వేసింది మొదలుకొని పొలం కోతకు వచ్చి వడ్లు ఇంటికి వచ్చేవరకు ఒక ఎకరాకు ఇప్పుడున్న కూలీలు మందు రేట్లు వడ్ల యంత్రాలకు వడ్లను ట్రాన్స్పోర్ట్ చేయడానికి మొత్తం కలుపుకొని 42 వేల రూపాయలు ఖర్చు అవుతుందని ఒక మహిళా రైతు తల పట్టుకొని చేతికొచ్చే పొలంలోని వరి దోమకాటుకు ఇతర పురుగుల తాకిడికి గురై వరి. గడను చేత పట్టుకొని బాధపడుతున్న కానుగంటి శంకరమ్మ రైతు తీరు వర్ణనాతీతంగా ఉంది. మరో రైతు తనకున్న పొలంలో వరి పంట వేసి మొదట నుండి నారు పోసినప్పుడు నుండి నాటు వేసి కలుపు తీసి మందులు వేసి వరి దిగుబడి వచ్చి యంత్రాల ద్వారా వడ్లను తీసుకొని ఇంటికి చేరుకునే వరకు సారు... ఎకరానికి 42,000 ఖర్చవుతుంది పండిన పంటకు దిగుబడి రేటు వస్తే 40 వేలు మాత్రమే ఎకరాకు వస్తున్నాయి దానికి గిట్టుబాటు రేటు ఉంటేనే ఆ పైకం కాస్త వస్తుంది ఒకవేళ వరి పంటకు పురుగు తాగిన రోగాలు వచ్చిన దానికి అదనంగా వేసే మందు స్ప్రే మరింత ఖర్చు పెరిగి 45 వేల వరకు వస్తుంది ఇక గిట్టుబాటు ధర మాత్రం అంతే ఉంటుంది ఇంకా తగ్గుతుంది తప్ప పెరగడం లేదంటూ రమేష్ అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కానుగంటి శంకరమ్మ తనకున్న 30 గుంటల పొలంలో వరి పంట వేసి కలుపు తీసి మూడుసార్లు మందులు వేసి ఇక వరి పంట గొలుసు వేసి మా ఇంటికి దాన్యంతో చేరుతుందని కలలుగంటున్న సమయంలో ఆ వరికి పురుగు తలిగి వరిగడ దాదాపు మందంగా గొలుసు వేసేది పోయి కేవలం రెండు మూడు గొలుసులు మాత్రమే దిగజారాయి అందులో అది అంత కూడా గట్టి గింజ లేక వట్టిగనే వేలాడుతుందని ఆవేదనతో తెలియజేస్తుంది మందుల రేట్లకు వెళితే యూరియాకు 350 కోరమండలంకు 850 ఇతర స్ప్రే మందులకు వాటిని స్ప్రే చేసే వారికి వేలలోధరలు ఉంటూ ఉంటే ఎలా కొనుగోలు చేసేది ఎలా పంట దిగుబడిని పెంచుకునేది ఎలా కుటుంబాలను పోషించుకునేదంటూ విలపిస్తున్నారు. వీరి ఆవేదన ఎవరికి కనిపించడం లేదు. ఆరుగాలం ఇంటిల్లిపాది కష్టపడితే ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు పిల్లలను కుటుంబాలను పోషించేది ఎలా పెరుగుతున్న మందులు రేటులకు సరిపడే విధంగా లేక మానసిక ఆందోళన గురై ఏమైనా చేసుకోవడమా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతులు, వీరి ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోని తగిన సహాయం అందించాలని లేదా పంట దిగుబడి రేటును పెంచాలని గుంటూరు పల్లె రైతాంగం కోరుతున్నారు మరి ప్రభుత్వ స్పందన ఎలా ఉంటుందో చూద్దాం.

## జై బాపు జై భీమ్ జై సం విధాన్

- యాత్రలో పాల్గొన్న ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి





**చట్టం ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, ముస్తాబాద్ మండల ఇంచార్జ్ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ పాల్గొన్నారు.గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో ఏళ్ళ బాల్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు, మండలంలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ను,రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని విచ్చినం చేయాలన్న బీజేపీ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడే ధ్యేయంగా సాగిన పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మరియు మండల, గ్రామ యూత్ కాంగ్రెస్ NSUI మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**చట్టం/హనుమకొండ:** దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ వారోత్సవాల గురించి హనుమకొండ జిల్లా అగ్నిమాపక అధికారి కొండం జయపాల్ రెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ వారోత్సవాల మొదటి రోజైన ఏప్రిల్ 14వ తేదీన దేశంలోని అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలోని స్కూళ్లు, కాలేజీలు, పెట్రోల్ బంకులు, సినిమా హాళ్లు, కోల్డ్ స్టోరేజీలు, పరిశ్రమలు, మొదలైన వాటిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు, ఆస్తి ప్రాణ నష్టం సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యాజమాన్యాలకు, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు హనుమకొండలోని అగ్నిమాపక కేంద్రం 8712699304, 8712699305, పరకాల అగ్నిమాపక కేంద్రం 8712699306, 8712699307 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. అగ్ని ప్రమాద సమాచారం త్వరగా తెలియజేస్తే ప్రమాద నష్టం ఎక్కువగా జరగకుండా చూడవచ్చునని ప్రజలకు సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారులు ఎల్. దయాకర్, వి. భద్రయ్య, హనుమకొండ పరకాల అగ్నిమాపక కేంద్రాల ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోస్రాలో ఘనంగా కుస్తీ పోటీలు



**చట్టం మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో నూతనముగా నిర్మాణం అవుతున్న తహసిల్దార్ కార్యాలయం పక్కన ఆదివారం మోస్రా విడీసీ సహకారంతో కుస్తీ పోటీలను నిర్వహించారు. కుస్తీ పోటీలలో పాల్గొనడానికి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి మల్ల యోధులు హాజరయ్యారు. చివరి కుస్తీ పోటీలో ఐదు తులాల వెండి కడియం విజేతకు ఇచ్చినట్లు బిల్లపోతా రెడ్డి తెలియచేశారు. ఈ కుస్తీ పోటీల నిర్వహణలో వీడీసీ చైర్మన్ తో పాటు, క్యాషియర్ బొజ్జ స్వామి గౌడ్, సెక్రటరీ నూలు సాయిలు, వైస్ సెక్రటరీ పిట్ల శ్రీకాంత్, విడిసి డైరెక్టర్లు, శ్రవణ్ కుమార్, కన్నా నరేందర్, సాయికుమార్, కుస్తీ పోటీలను తిలకించడానికి చుట్టూ పక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కుస్తీ పోటీల నిర్వహణలో వర్ని పోలీసులు ఉన్నారు.

## కంగ్టిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చట్టం, నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 20042005 టెన్త్ బ్యాచ్కు చెందిన విద్యార్థులు కలుసుకున్నారు. చాలా రోజుల తరువాత కలిసి ఎంతో ఆనందంగా కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి ప్రత్యేక వాహనంలో కంగ్టిలో ఆకర్షణగా నిలిచిన గురువుల స్వాగత ఊరేగింపు నిర్వహించారు. ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ సంబరాన్ని జరుపుకున్నారు. అనంతరం గురువులను సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## ఎంపీడీఓ హుస్సేన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చిన్ననాటి మిత్రులు



**చట్టం/పరకాల ;** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ఎంపీడీఓ మహమ్మద్ హుస్సేన్ శనివారం మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆయన చిన్ననాటి మిత్రులు పరకాల ప్రముఖ వైద్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, కోడెల రామ్మూర్తి, ఎండి ఇసాక్, వి. పాపయ్య వారి నివాసానికి వెళ్లి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎంపీడీఓ హుస్సేన్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఒక మిత్రుని కోల్పోయామని బాధపడుతూ తమ మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకము సద్వినియోగం చేసుకోవాలి.
- ఏపిఎం చిన్నయ్య.



**చట్టం రెంజల్ :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు, కుటీర పరిశ్రమలు, కుల వృత్తుల, వారు సద్వినియోగం చేసుకోవాలని ఏ పీ ఎం చిన్నయ్య సూచించారు. రెంజల్ మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఆదివారం ఏపీఎం చిన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కుటీర పరిశ్రమలకు, కులవృత్తులకు, నిరుద్యోగులకు పెద్ద పీట వేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈనెల 14వ తేదీ ఆన్లైన్ నమోదు గడువు ముగిడియన్ తో 14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవును ప్రకటించింది. మండల మహిళా సమాఖ్య ఆదేశాల మేరకు ప్రతి గ్రామ సంఘము నుండి 50 మంది పైచిలుకు నిరుద్యోగులు, కులవృత్తుల,వారు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాజీవ వికాస పథకం కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు చేసుకునే ఉత్సాహం కలిగిన నిరుద్యోగులు, కులవృత్తులు, కుటీర పరిశ్రమలు వారికి సంబంధిత ధ్రువపత్రాలతో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సంప్రదించాలని ఏపిఎం చిన్నయ తెలిపారు. రాజీవ యువ వికాస పథకాన్ని ప్రజలు, నిరుద్యోగులు, కుల వృత్తులు, కుటీర పరిశ్రమ వారు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చట్టం రామగుండం :** రైతులు పండించిన వడ్ల కొనుగోలు కేంద్రాని ఆకెనపల్లి గ్రామ లలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన అయోధ్య సింగ్ ఠాకూర్ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు 2 రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం లో అయిందని, రైతు భరోసా బోనస్, తెలంగాణ ప్రభుత్వం వేసింది అని అన్నారు, రైతులకు వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత అని అన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటల్ వడ్లకు 10 15 కిలోలు కటింగ్ చేశారని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు పక్షాన, పేదల పక్షాన నిలబడి పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, కోఆర్డినేటర్ గాదె సుధాకర్, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్, ఐలవేణి అనసూర్య, పూదరి స్వామి,ఆకుల రాజేశం, ఐలవేణి భీమయ్య, ఐలవేణి రవి, కుమ్మరికుంట మల్లేష్, సామల కుమార్, రాయిల్ల లక్ష్మణ్, మాదారవేణి మొండయ్య ఆకుల రాము, జిట్టావేణి లక్ష్మణ్, గుడికందుల చందు, ఐలవేణి అశోక్, రాయిల్ల సాగర, రాయిల్ల శ్రీనివాస్, జిట్టావేణి కుమార్, జిట్టావేణి వేణు, ఆకుల సాయి, ఆకుల రఘు, గుడికందుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నాగుర్ల



**చట్టం / పరకాల;** వరంగల్ శివనగర్ లోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్ లో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ అరుణ పుత్రుడు దినేష్ నవత దంపతుల పుత్రిక అశ్విత పటేల్ కు కర్ణ వేదనము, పుత్రునకు నామకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలే రావు మనోహర్ రావు,రాష్ట్ర నాయకులు రంగారావు,కౌడగాని రాంబాబు,కె.ఎస్ రావు, శివాజీ, సత్యనారాయణ రెడ్డి,నాగరాజు, రాజేందర్ రెడ్డి, రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS



# సత్యవంతుడైన సారధి – హలో షాద్ నగర్ వారధి కేపీ.!

- నిర్భయ కలం... నిస్సహాయ ప్రజల గొంతుక – కేపీ
- రాష్ట్రస్థాయి అవార్డును సొంతం చేసుకున్న కేపీ.



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** – జర్నలిజం అనేది ఒక వృత్తి కాదు... ఒక విధేయత. ఈ సిద్ధాంతాన్ని జీవంగా మలచిన పేరు కె.పి. హలో షాద్ నగర్ పేరుతో ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు, పాత్రికేయ ధర్మాన్ని నిలబెడుతున్న రచనలు సామాజిక మార్పుకు ఆధారంగా నిలుస్తున్నాయి.కల్పిత కథల హయాంలో, నిజాయితీ కలిగిన పాత్రికేయులు అరుదుగా మారిన ఈ కాలంలో, నిజాన్ని నిలబెట్టిన కలం జర్నలిస్టు కె.పి. గారి సొంతం. ఆయన కథనాల్లో మానవీయ కోణం దాగి ఉంది, సామాజిక బాధ్యత స్పష్టంగా కనిపిస్తుంది. నిరాశ్రయుల కు, నిరుపేదలకు ఆధారంగా నిలిచే మాటలు ఆయన కలం మంచి ప్రేరణగా నిలుస్తున్నాయి.

**విలక్షణం – విలువల కలం–కె.పి గళం**

నాయకుల ప్రకటనలకు కాదు... ప్రజల బాధలకు ప్రాధాన్యం ఇచ్చే జర్నలిస్ట్ కె.పి. అధికారిక నోటీసుల కన్నా మానవీయ సమస్యలే మిన్న అన్న చందంగా అతని కథనాలు కదం తొక్కుతున్నాయి. కార్మికుల నుండి కర్షకుల వరకు శ్రామికుల నుండి శ్రమజీవుల వరకు ఉద్యమకారుల నుంచి ప్రభుత్వ పాలన అధికారుల వరకు మంచి నుంచి చెడు వరకు దగ్గర నుండి దూరం వరకు లోకల్ నుంచి గ్లోబల్ వరకు నలుదిక్కుల కాదేది కథనం అన్న చందంగా - కె.పి. రచనలు కేరాఫ్ అడ్రస్ గా మారాయని అనడంలో అతిశయోక్తి లేదు.

**సోషల్ మీడియా సేవలో హలో షాద్ నగర్ మార్క్**

ఇప్పటిదాకా సోషల్ మీడియా అంటే వార్తలు, వినోదం, విమర్శల వేదిక అనుకున్నారు. కానీ, హలో షాద్ నగర్ సంస్థ మాత్రం దీన్ని సేవా సాధనంగా మలిచింది. సోషల్ మీడియా ద్వారా ప్రజల సమస్యలను పసిగట్టి, సమయాని కి స్పందించి, సమస్యలకు మార్గం చూపే వేదికగా "హలో షాద్నగర్ "మారింది.హలో షాద్ నగర్ టీం దాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తోంది. బలహీన వర్గాల హక్కుల సాధనకు తన కలంతో పరిష్కార మార్గం చూపడం లో దీటు రాయి.ఈ సంస్థను కె.పి. సమర్థంగా నడిపిస్తూ, ప్రజల సమస్యలను వినిపించే వేదికగా తీర్చిదిద్దారు.

**కళాకారుడు – కలంతో కూడిన కర్త**

కేవలం జర్నలిస్టే కాకుండా, కె.పి. గారు ఓ గొప్ప కళాకారుడు కూడా. షార్ట్ ఫిలిమ్స్‌లో నటించి తన అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. పాత్రికేయ విశ్లేషణలు, సహజ నటనా నైపుణ్యం రెండింటినీ సమన్వయం చేస్తూ, యువతకు ప్రేరణగా నిలుస్తున్నారు.

**అవార్డు అర్హతకు జీవితం ఒక ఉదాహరణ**

ఈసారి ఉగాది పురస్కారానికి కె.పి. ఎంపిక కావడమం తటితో, నిజాయితీకి, ధైర్యానికి, ప్రజాసేవకు ఓ గుర్తింపు లభించింది. ఆయన జర్నలిజం తూర్పు వెలుగులా చీకటిలో ప్రకాశిస్తుంది. ఈ ఆశాజ్యోతి మరెన్నో జీవితాల్లో వెలుగు నింపాలి అని ప్రజల ఆకాంక్షిస్తున్నారు. "ప్రతి జీవితం విలువైనది - ప్రతి సహాయం పవిత్రమైనది" - ఈ స్ఫూర్తితో కొనసాగుతున్న కె.పి. సేవా యాత్ర, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలని వేడుకుంటుంది

## నిజాంపూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం నిజాంపూర్ లో ఐకెపి మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లామార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామచందర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. రైతులు ఆరుగలలు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ఉండాలని అన్నారు, రైతులు తమ యొక్క వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొంది లాభాలను గడించాలని రైతులకు సూచించారు. మహిళా సంఘాలకు సహకరిస్తూ వరి ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం భూమేష్ గౌడ్, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు సాయమ్మ, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాకేజీ పనులకు త్వరలోనే నిధులు...

- మాజీ మంత్రి షబ్బీర్ అలీ...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** ప్రాణహిత చేవెళ్ల 22వ ప్యాకేజీ పనులకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారు. ఆదివారం జల సౌధలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్యాకేజీ 20, 21, 21ఏ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.మునిపల్లి ఎత్తిపోతల పథకం పెండింగ్ బకాయిల విడుదల, ఆర్మూర్ నియోజకవర్గంలోని నాలుగు మైనర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణ, చౌటపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో పైపులైన్ లీకేజీల మరమ్మతులు, సిద్దాపూర్ రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారన్నారు. అలాగే జిల్లాలో ఇతర సాగు నీటి పథకాలపై చర్చించినట్లు వివరించారు

## మెగా రక్తదాన శిబిరానికి రక్తదాతలు తరలిరావాలి...

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు....



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. రక్తదాతలు పెద్ద సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమాద్ మాట్లాడుతూ రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడి అంబేద్కర్ మహాశయునికి నివాళులు అర్పించాలని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ రక్త దాన శిబిరం కొనసాగుతుందని రక్తదానం చేయాలనుకున్నవారు 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్, ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఉచిత శిక్షణ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** నిజామాబాద్ జిల్లాలోని మహిళా విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పోలీసు కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. విద్యార్థినిలు తమను తాము రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణకు ), భవిష్యత్తు నిర్మించుకోవడానికి మోటివేషన్ (ప్రేరణ) సమాజంలో మహిళలపై జరిగే నేరాల పట్ల పోలీస్ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ఏప్రిల్ 25 నుండి మే 2వ తేది వరకు నిర్వహించనున్నామన్నారు. నిజామాబాద్ లోని ఆర్మూర్ రోడ్డులో గల ఆర్ బివిఆర్ఆర్ స్కూల్ లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరగుతుందన్నారు. 9,10, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ఈ శిక్షణ శిబిరానికి అర్హులన్నారు. వీరికి ఉదయం అల్పాహారం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను ఈ నెల 13 నుంచి 24వ తేదీ వరకు ఫోన్ నెంబర్ : 90009 94312కు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి




**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య కామారెడ్డి ఆధ్వర్యంలో పంపరి ప్రవీణ్ కుమార్, బాధవాత్ దేవుల అధ్యక్షతన సమావేశం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేయుట జరిగింది.

ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెంచాలని, బదిలీలలో, పదోన్నతులలో ప్రవేశాలు మెరుగుపరచిన వారికి పాయింట్స్ లో ప్రాధాన్యత ఇస్తాము అనడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. ఎక్కడ అయితే గురుకులాలు, మోడల్ స్కూల్స్, హాస్టల్స్ ఉంటాయో వాటికి దగ్గర లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఎట్టి పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెంచుట సాధ్యం కాదు, ప్రైవేట్ పాఠశాల సంఖ్య కూడా అధికంగా ఉంది కనుక ప్రభుత్వం ఈ అంశం పైన పునరాలోచించాలి సరైన నిర్ణయం తీసుకోవాలి అని తెలిపారు. AAPC ద్వారా ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు మెరుగుపరచి పనులు పూర్తి చేసిన పాఠశాలలకు బిల్లులు చెల్లించాలి అన్నారు. కులగనన సర్వే చేసిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ అందించాలి డిమాండ్ చేశారు. DSC2008 అభ్యర్థులు జనవరి 2025 లో విధులలో చేరిన ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలన్నారు.

## జయహో అంబేద్కరా...!



**చట్టం వికారాబాద్ జిల్లా ప్రతినిధి;**

దళిత వాడలో పుట్టిన
దరిద్రాన్ని చవిచూసిన
అస్పృశ్యునిగా చూసిన
పలుకమ్మ ఓ విజయమ్మా!!
ఊరికి చివర గుడిసే
బడిలో ఓ మూలన
బ్రతుకే భారమైన వేళ
పలుకమ్మ ఓ విజయమ్మా!!
పేదింటి పేరుమాళ్ల పెన్నిధి
ఎక్కడిదీ అంటరానితనం
ఎవరిది దొరతనం దిక్కారం
పలుకమ్మ ఓ విజయమ్మా !!
శూద్రుడు అని జాతి భేదం
హీన కులమనే తారతమ్యం
వెట్టిచాకిరి బానిసత్వం
పలుకమ్మ ఓ విజయమ్మా!!
ఈభానిస సంకెళ్ళు తెంచుటే
ఇక చదివే దానికి రహదారి
ఊరి బడి గదిలో చివరన
పలుకలమ్మ ఓ విజయమ్మా!!
ఊరు దాటి పట్నమే ఏగి
పై చదువులెన్నో చదివి
దేశ విదేశాలు ఎన్నోతిరిగి
పలుకమ్మ ఓ విజయమ్మా !!
న్యాయ శాస్త్రాలెన్నో చదివి
పలుదేశ న్యాయాన్నే వడపోసి
న్యాయబద్ధ రాజ్యాంగ రూప కీర్తి
పలుకమ్మ ఓ విజయమ్మా !!
రిజర్వేషన్లు ఎన్నో కల్పించే
చట్టాలు ఎన్నో తెచ్చే
ఆర్టికల్స్ ఇన్ నో రాసే
పలుకమ్మ ఓ విజయమ్మా!!
నేడాయేధళితుందరికీ దేవుడు
నిరక్షరాస్యులంతా అక్షరాస్యులు
చదువులమ్మ ఒడి లో ఓనమాలు
పలుకమ్మ ఓ విజయమ్మా!!
దిద్దిన అక్షరాలే డిగ్రీ పట్టాలై
అవే మా ఉపాధి మార్గాలై
రేపటి భావి తరాలవారమని
పలుకమ్మ ఓ విజయమ్మా!!
నీ చదువు నీ రాజ్యాంగం
మా ధైర్యం మా వెలుగు
ఉద్యోగం శోధన రాజకీయం
పలుకమ్మ ఓ విజయమ్మా !!
నేడు అన్నింటా మీ మై
నీ బాటలో వారసుల మై
రేపటి తరాలకు వారదులమై



పలుకమ్మ ఓ విజయమ్మా!!

**రచన: విజయలక్ష్మి పున్న**
**టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్. హైదరాబాద్**

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

- ముధోల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్..



**చట్టం, లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మండలంలోని కనకాపూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు...రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు. రైస్ మిల్లర్ల కోతలను ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని స్పష్టం చేశారు. రైతుల అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, బిజెపి మండల అధ్యక్షులు సాయన్న, గిర్మయి చిన్న దేవన్న,ఓరగంటి గోపి, ఐకెపి ఎపిఎం మల్లేష్, ఐకెపిసిసి శ్రీనివాస్, ఐకెపి సీఏ దెబ్బడి పోశెట్టి, ఐకెపి మహిళ అధ్యక్షురాలు నీరడి సాగర, బాద్దేవ్ ప్రేమల, గ్రామ ప్రజలు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మారుస్తే ఉపేక్షించేది లేదు



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా ముదురు నియోజకవర్గం కుబీర్ మండలం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిరుద్దిన్ బంక బాబు నేతృత్వంలో చేపట్టిన జై భీమ్ జై బాబు జై సవిధాన్ అనే కార్యక్రమాన్ని పార్టీ గ్రామంలో గ్రామ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆదేశాల మేరకు ఆదివారం కుబీర్ మండలం లోని పార్డీ బి గ్రామంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మండల్ అధ్యక్షులు బసిరుద్దీన్ గారు సీనియర్ నాయకులు బంక బాబు బిసి కన్వినర్ వివేకానంద, డి సందీప్ పార్డీ బి మాజీ సర్పంచ్ రాజన్న, మాజీ సర్పంచ్ శేఖర్ నరేంధర్, గంగాధర్, గ్రామస్తులు, పలువురు నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేపెల్లి పరామర్శ



**చట్టం:శంకరపట్నం :** శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల నియోజకవర్గ ఇన్చార్జి బూర్ల మొగిలి,సీనియర్ రిపోర్టర్ బూర్ల రాజుల తల్లి మధునమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం దినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ మాజీ విప్ ఆరేపల్లి మోహన్ మధునమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆరె సంక్షేమ సంఘం నాయకులు



**చట్టం/పరకాల ;** హనుమకొండ జిల్లా నడికూడ మండలం నడికూడ గ్రామంలో రైతు రక్షణ కమిటీ మండల అధ్యక్షులు వాంకే రాజు తాత వాంకే రాజేశ్వర్ రావు పరమపదించిన విషయం తెలుసుకున్న ఆరె సంక్షేమ సంఘం నాయకులు నడికూడ గ్రామం సందర్శించి రాజేశ్వర్ రావు చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగుర్ల శంకర్ రావు, వాంకే రాజన్న, రైతు రక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా నాయకులు కొల్లూరి కండెరావు, పేర్వాల లింగమూర్తి, నాగుర్ల రాజేశ్వర్ రావు, బెంబిర ఆనందరావు, నడికూడ గ్రామ అధ్యక్షులు హెండిగా వెంకటేష్, లోకటి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్ రావు, దిలీప్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ లో ఘనంగా దుర్గమ్మ జాతర ఉత్సవాలు

- జాతరలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్



**చట్టం, తూప్రాన్:** తూప్రాన్ మండలం కిష్టాపూర్ లో దుర్గమ్మ ఆలయంలో ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిష్టాపూర్ లో కనకదుర్గమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్, తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ లు హాజరై అమ్మవారి దర్శనం చేసుకొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. సీనియర్ బీజేపీ కార్యకర్త ఎల్లా గౌడ్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ పోచయ్య ముదిరాజ్, మున్సిపల్ మాజీ అధ్యక్షులు మహేష్ గౌడ్, నాగరాజ్ గౌడ్, తూప్రాన్ మండల మాజీ అధ్యక్షులు సిద్దిరాములు యాదవ్, కిష్టాపూర్ గ్రామ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో



**చట్టం నస్రుల్లాబాద్:** భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు కామరెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సున్నం సాయిలు ఆధ్వర్యంలో పార్టీ ఆదేశాలను గావ్ చలో బస్తి చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కంది సావిత్రి, కిసాన్ మోర్చా అధ్యక్షులు యాదగిరి గౌడ్, సీనియర్ నాయకులు అరిగే నారాయణ, కంది పెద్ద మల్లేష్, ఉల్లెంగ గోపి, జగ్బీర్ సింగ్, రాఘవ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొరం అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



**చట్టం, నవీపేట్ :** ఎలాంటి అనుమతులు లేకుండా మొరం అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ పట్టుకున్నట్లు నవీపేట ఎస్సై వినయ్ ఆదివారం తెలిపారు. నవీపేట్ మండలం ధర్మారం గ్రామ శివారులో మొరం అక్రమంగా తరలిస్తున్నారు అన్న సమాచారం మేరకు అక్కడికి వెళ్లి మొరం తరలిస్తున్న టిప్పర్ TS12UB8478 మరియు జెసిబిAP27AK2514 పట్టుకొని ఠనాకు తరలించి సదరు వ్యక్తి సూర నరసయ్య, డ్రైవర్లు షేక్ జునైద్ ఖాన్, నగేష్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మొరం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వినయ్ హెచ్చరించారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు బిల్లుల పంపిణీ చేసిన పోచారం



**చట్టం నస్రుల్లాబాద్ ::** డబుల్ బెడ్ రూమ్ నిర్మించుకున్న, లబ్ధిదారులకు కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని నసరుల్లాబాద్ మండలానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ నిర్మించుకున్న లబ్ధిదారులకు ఆదివారం రోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, చెక్కుల పంపిణీ చేశారు. మండలానికి చెందిన నలుగురికి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నసుల్లాబాద్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పాల్త్య విఠల్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మజీద్, మాజీ ఎంపిటిసి కంది మల్లేష్, నాయకులు ఖలీల్, మైషగౌడ్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుస్తీ పోటీలు



**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయ్ పేట్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామ కమిటి ద్వారా ఏర్పాటు చేసిన కుస్తీ పోటీలకు మరియు బీర్కూర్ మండల కేంద్రంలోని రామాలయంలో జరిగిన రథోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి ఈ సందర్భంగా కుస్తీ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 25 సంవత్సరాల తరువాత ఓకే వేదిక పై కలుసుకున్న పూర్వ విద్యార్థులు...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ జూనియర్ కళాశాలకు చెందిన 1998 2000 బ్యాచ్ కీ చెందిన సీఈసీ గ్రూప్ పూర్వ విద్యార్థులు ఆదివారం సదశివ నగర్ మండలంలో ని పద్మాజీవాడి గ్రామంలో ని ఓ వ్యవసాయ క్షేత్రంలో 25 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసు కున్నారు. ఈ సందర్భంగా కళాశాలో ని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం కళాశాలలో విద్యా బోధనలు చేసిన అధ్యాపకులు రాజాగంభీర్రావు, గోపాల్ రెడ్డి, లింగారెడ్డి, కృష్ణ, కృష్ణ ప్రసాద్ కు శాలువాలు కప్పి, మెమోటో లతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, సంతోష్, రాజేందర్,శ్రీకాంత్, మోహన్,గంగాధర్, సురేందర్, సుకుమార్, నరేష్తదితరులు ఉన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## అంగరంగ వైభవంగా రథోత్సవం



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** రామారెడ్డి మండల కేంద్రంలో సీతారామశ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం 5 గంటలకు దేవతామూర్తుల విగ్రహాలను రెండు రథాలపై ఊరేగించారు. యువకులు, గ్రామస్థులు రథాలను స్వయంగా లాగి భక్తిని చాటుకున్నారు. ఇళ్ల వద్దకు రథం రాగానే మహిళలు నీళ్లు పోసి ఉత్సవ మూర్తులకు మంగళ హారతులిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఏపీ బాణసంచా పరిశ్రమలో పేలుడు ఘటనలో మరో ఇద్దరు మృతి.. ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య



**చట్టం అమరావతి :** ఆంధ్రప్రదేశ్ లో అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని బాణసంచా తయారీ కేంద్రంలో ఆదివారం బాణసంచా పరిశ్రమలో పేలుడు ఘటనలో మరో ఇద్దరు మృతి చెందారు. పరిశ్రమలోని బాణసంచా పేలుడికి గురు చనిపోగా, ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు చనిపోవడంతో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరుకుంది. మృతులు అప్పికొండ తాతబాబు, సంగ రాతి గోవింద్, దాడి రామలక్ష్మి, దేవర నిర్మల, పురంపాప, గుంపిన వేణుబాబు, శానవెల్లి బాబురావు, చదలవాడ మనోహర్‌లుగా గుర్తించారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేష్ , వంగల పూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనను సీఎం చంద్రబాబు మంత్రి అనితను ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు.

## పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం తేవాలి



**చట్టం మిర్యాలగూడ:** రైతు పండించిన పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం తేవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్‌సభ 30వ మహాసభల సందర్భంగా సంఘం ఉపాధ్యక్షుడు ప్రభులింగం, సహాయ కార్యదర్శి సంధ్య, కోశాధికారి నరేంద్ర ప్రసాద్, నిమ్మల నర్సింహ, సుభాన్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన జాతా ఆదివారం మిర్యాలగూడకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1936లో ఏర్పాటైన ఏఐకెఎస్ రైతాంగ సమస్యలపై పోరాడుతోందన్నారు. దున్నేవాడికే భూమి, రక్షిత కౌలుదారు చట్టం కోసం పోరాడిందన్నారు. భూసంస్కరణలు, భూసేకరణ 2013 చట్టం, ఆహర భద్రత చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన మూడు రైతు చట్టాలకు వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక ఉద్యమంలో అఖిల భారత కిసాన్ సభ కీలక పాత్ర పోషించిందన్నారు. మద్దతు ధర గ్యారెంటీ చట్టం, రుణమాఫీ చట్టం, పంటల బీమా పథకాన్ని రైతులకు అనుగుణంగా సవరించాలన్న తదితర డిమాండ్లపై దేశవ్యాపిత రైతులను సమీకరించి పోరాడుతోందన్నారు. కౌలు రైతులు, మహిళా రైతులు, పాల రైతులను ఏకం చేసి రైతుల హక్కుల పరిరక్షణకు, ప్రజల ఆహార భద్రత కోసం పోరాడుతున్న అఖిల భారత కిసాన్‌సభ జాతీయ మహాసభలు ఏప్రిల్ 15,16,17 తేదీల్లో తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో జరుగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కనకయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ. సయీద్, లింగానాయక్, యాదగిరి, రామలింగం, వల్లపట్ల వెంకన్న, ఎర్రబోతు పద్మ, శాంతాభాయి, దుర్గమ్మ, షమీం తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌పై కవితాగానం



**చట్టం రాజమహేంద్రవరం అర్బన్:** ఈ నెల 14వ తేదీ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం రాజమహేంద్రవరంలోని కందుకూరి వీరేశలింగం పురమందిరంలో నిర్వహించిన కళాగౌతమి రచయితల సమావేశంలో అంబేడ్కర్ జీవిత విశేషాలను తెలియజేస్తూ పలువురు కవులు చక్కటి కవితాగానం చేశారు. 'ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ అంబేడ్కర్' అనే అంశంపై జరిగిన ఈ కవితాగానంలో కవులు మల్లెమొగ్గల గోపాలరావు, వీవీ సుబ్రహ్మణ్యం, జో.రా శర్మ, ఎం .సూర్యనారాయణ, ఓబులేశు తదితరులు అంబేడ్కర్ గొప్పదనాన్ని, ఆయన ఆశయాలు, ఆలోచనాధోరణి, సాధించిన విజయాలను, రాజ్యాంగ నిర్మాతగా ఆయన ఎదిగిన తీరును కవితాగానంతో ఆసక్తిగా తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చేతులమీదుగా సత్కారం పొందిన ప్రముఖ సాహితీవేత్త, రచయిత అరిపిరాల నారాయణరావు, ఎన్నో ప్రవచనాలు, అనేక బిరుదులు అందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి తాతా సందీప్‌శర్మలను సత్కరించారు. కళాగౌతమి వ్యవస్థాపకుడు బీవీఎస్ మూర్తి, అధ్యక్షుడు పీవీబీ సంజీవరావు, కవి వై.మోహనరావు చేతులమీదుగా ఈ సత్కార కార్యక్రమం జరిగింది. కళాగౌతమి కార్యదర్శి బీహెచ్‌వీ రమాదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కవి ఓబులేశు వందన సమర్పణ చేశారు.

## సన్న బియ్యం ధరలు దిగి వచ్చే

- మార్కెట్‌లో క్వింటాకు రూ.400 మేర తగ్గిన సన్నబియ్యం ధరలు
- మధ్య తరగతి వర్గాల్లో ఆనందం
- రేషన్‌దుకాణాలకు క్యూ కడుతున్న ప్రజలు



**చట్టం భువనగిరి:** గత ప్రభుత్వాలకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తోంది. దీంతో బహిరంగ మార్కెట్లో సన్నబియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. నిన్న మొన్నటి వరకు ఉన్న సన్న బియ్యం ధరకు ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాకు రూ.400 నుంచి రూ.600 వరకు తగ్గింది. గత నెలలో ఫైన్ క్వాలిటీ బియ్యం వివిధ బ్రాండ్ల వారీగా క్వింటా ధర రూ.5,800 నుంచి రూ.6,500 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.5వేల లోపే ధర ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నరకం వరి సాగును ప్రోత్సహించి సన్న ధాన్యానికి రూ.500 బోనస్ కూడా ప్రకటించడంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేశారు. అనుకున్న మేరకు అధికంగా సన్నధాన్యం కొనుగోళ్లు పెరిగాయి. దీంతో సన్నబియ్యం ధరలు తగ్గుతుండడంతో మధ్య తరగతి వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

**యాదాద్రిజిల్లాలో 2.03లక్షల రేషన్‌కార్డులు**

యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపులు ఉన్నాయి. సుమారు 2.03లక్షల మంది కార్డుదారులు ఉన్నారు. ఈ కార్డులకు ఒక్కో యూనిట్‌కు ఆరు కిలోల చొప్పున, అంత్యోదయ కార్డుదారులు 13,711 మంది ఉన్నారు. వారికి ఒక్కో కార్డుపై ప్రభుత్వం 35కిలోల చొప్పున బియ్యం సరఫరా చేస్తోంది. వీటికి ప్రతినెలా 4,304.669 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం కేటాయించి పంపిణీకి చర్యలు చేపట్టింది. గతంలో దొడ్డు బియ్యం సరఫరా చేయడం, వాటిని లబ్ధిదారులు తినకపోవడంతో బయటి మార్కెట్‌లో రీసైక్లింగ్ జరిగేవి. ఇప్పుడు సన్న బియ్యాన్ని లబ్ధిదారులే వినియోగిస్తుండడంతో బయటి మార్కె ట్‌లో సన్నబియ్యం విక్రయాలు తగ్గి ధరలు కూడా తగ్గుముఖం పడుతున్నాయి.

**అదుపులోకి వచ్చిన సన్నాల ధరలు**

రేషన్ దుకాణాల్లో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో మార్కెట్‌లో సన్నబియ్యానికి డిమాండ్ తగ్గి ధరలు అదుపులోకి వచ్చాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు పరిశీలిస్తే బీపీటీ రకం సోనా బియ్యం రూ.5,400, ఆర్ఎన్ఆర్ రూ.5,400, జైశ్రీరామ్ రూ. 5,500, హెచ్ఎంటీ రైస్ రూ.5,600 ఉన్నాయి. గత నెలతో పోలిస్తే ప్రస్తుత మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నారు. ఈ నెలలో క్వింటాల్ రూ.400 నుంచి రూ. 600ల ధరలు వరకు తగ్గాయి.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మనకు కుడి భుజమా..? కంట్లో నలుసా..!

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల్లో ఆంతర్యం ఏంటి..
- ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోలతో యుద్ధాలు జరగనున్నాయా...?
- అరికట్టే అవకాశాలు లేవా...?
- (వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ )






సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది అని చెప్పుకోవాలి. బిజెపి, టీఆర్ఎస్, విద్యార్థి సంఘాలు విపరీతమైన దుష్ప్రచారం జరుపుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూములలో వన్యప్రాణులను జనావాసాలకు వస్తున్నయంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) ద్వారా అనేక ఫేక్ వీడియోలు తయారు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దృశ్య ప్రచారం చేస్తూ 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినప్పటికీ దానిని అడ్డుకోవడం వెనుక రాజకీయ కుట్ర ప్రతిపక్ష పార్టీలు గట్టిగానే ప్రయత్నం చేసేయనే చెప్పాలి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోలతో యుద్ధాలు జరగనున్నాయా..? అంటే అవుననే సంకేతాలు కూడా వినిపిస్తున్నాయి. తప్పుడు ప్రచారం చేస్తూ, రెచ్చగొట్టే విధంగా విషప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే ఏదో రకమైన ఆదాయం మార్గాలను చేకూర్చుకోవాలి, కొంచ గచ్చిబౌలి లో ఉన్న ప్రభుత్వానికి చెందిన 400 ఎకరాల భూమిని బ్యాంకు ద్వారా లోన్ తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విద్యార్థి యూనియన్ నాయకులతో కుమ్మక్కై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విషప్రచారాన్ని కి (ఏఐ) ద్వారా మరింత ఫేక్ వీడియోలు తయారు చేసి ఫోటోలు తయారుచేసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తెలిసిందే. సుప్రీంకోర్టు కూడా స్పష్టంగా 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందిందే అని తీర్పును వెలువరించింది. అయినా ప్రతిపక్ష పార్టీలు టిఆర్ఎస్, బిజెపి కమ్యూనిస్టు పార్టీలు కూడా దానికి వత్తాసు పలుకుతూ పర్యావరణానికి ముంపు వాటిల్లుతుందంటూ, ఆందోళన చేపట్టడం వెనుక ఆలోచన మంచిదే కానీ, నిజ నిజాలు తెలుసుకోకుండా అక్కడ వన్యప్రాణులు బయటికి వచ్చి జనావాసులలో చనిపోతున్నాయని దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సబాబో చెప్పాల్సిందే. గత కెసిఆర్ ప్రభుత్వం లాగా పన్నులు పరిస్థితులు ఎలా ఉంటాయో అందరికీ తెలుసు, కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వానికి చెందిన 400 ఎకరాల భూముల ద్వారా సమకూర్చుకుంటే, రాష్ట్ర ప్రజలపై వాణిజ్య పన్నులు, మద్యం అమ్మకాలు ,భూముల అమ్మకాలే కొత్తగా ఎలాంటి పనులు విధించడానికి అవకాశం ఉండదు. అలా విధిస్తే ప్రజలు తిరగబడతారు అందుకని ఉన్న కొద్దిపాటి ఆదాయం మార్గాలను ఎలాగోలాగా నెట్టుకురావాలి. రేపటి తరానికి ఫ్యూచర్ సిటీ నిర్మించాలంటే, ప్రభుత్వానికి నిధుల అవసరం, కాబట్టి గతంలో ప్రవేట్ పరం కాబోతున్న 400 ఎకరాల ప్రభుత్వ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి చెందినవే అని సుప్రీంకోర్టు కూడా స్పష్టంగా చెప్పింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా గుట్టలు, ప్రభుత్వ భూములను శౌక ధరలకు అమ్ముకొని, ఆదాయం సమకూర్చుకొని అనేక పథకాలు అమలు చేసేందుకు ప్రయత్నం చేసింది. వారు చేసిన పనే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై సోషల్ మీడియా, సామాజిక మధ్యమాలలో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దృష్ప్యా ప్రచారం చేస్తూ హెచ్ సి యు భూముల్లో పరిసర ప్రాంతాలలో ఏనుగులు వన్యప్రాణులు ఉన్నాయంటూ, అడవిని నరకడంతో జనవాసులలోకి వచ్చి, చనిపోతున్నాయని, దీనివల్ల పర్యావరణ ప్రభావితం చూపుతోందని, విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేస్తూ శాంతియుతంగా ఉన్న యూనివర్సిటీని అశాంతి యుతంగా మార్చే ప్రయత్నం చేస్తుంది, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలంటే ఏదో రకమైన వనరులు తీసుకొని, ఉద్యోగ ఉపాధి కల్పించాల్సిన అవసరం పైన ఉంటుంది. అలాంటి ప్రభుత్వాలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ )ద్వారా తప్పుడు సంకేతాలు పంపుతూ రేపటి సమాజానికి ఎంత ప్రమాదకరంగా వస్తున్నాయో ( ఏఐ) మంచికంటే, చెడు, విష ప్రచారం జరుగుతుంది. ఏ ఐ ద్వారా అనేక ప్రమాదాలు పొంచి ఉందని మేధావులు చెప్తున్నారు. మనం వాటిని ఎంతవరకు నమ్మాలి నమ్మకూడదు అన్నది కూడా అవసరం ఉంది. ఇలాంటి ఫేక్ వీడియోలను, ఫోటోలను ప్రభుత్వాలు అరికట్టలేవా..? చెడు ప్రచారం చేసే వారిపై చర్యలు చేపట్టాల్సిన అవసరం కూడా ఎంతైనా అవసరం. లేదంటే మరింత ప్రమాదంలోకి ప్రభుత్వాలు, ప్రజలు కూడా వెళ్లాల్సి ఉంటుంది.కంచ గచ్చిబౌలి ప్రాంతంలో నుంచి వన్యప్రాణులు భయంతో పారిపోతున్నాయని అనేక ఫేక్ ఫోటోలు వీడియోలు సామాజిక మధ్యమలలో ప్రచారం ,వైరల్ కావడంలో నిజం లేదు. అసలు కంచ గచ్చిబౌలి భూములలో ఒకవైపు జెసిబి లతో చెట్లను కొట్టేస్తూ మరోవైపు నెమళ్లు అంటూ సోషల్ మీడియాలో విపరీతమైన ప్రచారం, ప్రతిపక్షాలు కూడా ( ఏ ఐ) ద్వారా వీడియోలు చేసి ప్రచారం చేయడం పట్ల సమాజానికి కీడు చేసినట్లే కాదా..? నిజం నోరు దాటేలోపు అబద్ధం 60ఊళ్ళులో చుట్టింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఇచ్చిన భూములను తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసేసుకుంటుందంటూ విపరీతమైన ప్రచారం జరుగుతుంది. బి జె ఎల్ పి నేత మాట్లాడుతూ కంచ గచ్చిబౌలిలోని 2,374 ఎకరాల భూములను ప్రభుత్వం 1973లో సెంట్రల్ యూనివర్సిటీకి అడ్వాన్స్ పొజిషన్ పద్ధతిలో ఇచ్చింది. సెంట్రల్ యూనివర్సిటీ భూములు కాదని ప్రశ్నించడం వెనుక నిజమెంత..? రేపు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇదే పరిస్థితి చేపట్టారా..? సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినా కూడా ఇంకా తప్పుడు ప్రచారం చేయడం వెనుక అంతర్యమేంటో..? నిన్న మాట్లాడింది ఈరోజు మాట్లాడరు ఈరోజు మాట్లాడింది రేపు మాట్లాడరు అంటే పరిస్థితులు మారుతున్న కొద్దీ మార్పు చెందవలసిన అవసరం ఎంతైనా ఉంది..!? ఇప్పటికి కూడా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాన్ని ఆపి ప్రభుత్వాలకు సహకరించాల్సిన అవసరం ఉంది. నిజానిజాల గురించి మనం మాట్లాడుకోవాలి. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ నగరంలో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను దాని కేటాయించారు. ఎన్ని ఎకరాలు ఇచ్చారన్న విషయం ఎక్కడ కూడా రాతలు గాని రోతలో గాని రాసిన పత్రాలు లేవు. యూనివర్సిటీ కూడా తన భూముల చుట్టూ ప్రహారి ఏమి కట్టలేదు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల విలువైన భూములను అమ్మేసి కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకుంది. కోకాపేట నియో పాలిష్ వంటి ప్రాంతాలు అత్యంత విలువైనవి కావా..? అక్కడ కొండలు గుట్టలు చెట్లు వదలను తొలగించారా లేదా..? దీనికి కేసీఆర్ కేటీఆర్ సమాధానం చెప్పాల్సిందే..!? తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మద్యం అమ్మకాలు చాలా పెద్ద స్థాయిలోని పెరిగాయి. ప్రతిపక్షంలో ఉన్న మహేశ్వర్ రెడ్డి ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఉన్నాడు ఏనాడైనా కెసిఆర్ ను ప్రశ్నించాడా..!? కెసిఆర్ ప్రభుత్వంలో అనేక వాణిజ్య పన్నులు విధిస్తూ, ప్రభుత్వ భూములు అమ్ముకొని ప్రధాన ఆదయ వానరులు గా ఎంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో పెట్టిన కేటీఆర్ కు మాట్లాడి నైతిక హక్కు ఎక్కడిది..? దేశంలోని అత్యధిక వనరులు ఉన్న రాష్ట్రంగా మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను ఈరోజు అప్పులు తెచ్చుకునే విధంగా చేశారంటే ఈ పాపం ఎవరిది..? 2015 నుంచి 24 వరకు టీజీఐసిసి భాగ్య స్వామ్యం తో 342 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేసి, 9000 పైగా కోట్ల ఆదోని సమకూర్చుకుంది. 2018_24 వరకు హెచ్ఎండిఏ ద్వారా ప్రభుత్వ స్థలాలను అభివృద్ధి చేసి 1445 ప్లాట్ల 7,81,612 చదరపు గజాలను విక్రయించి 12,000 కోట్ల మేరకు ఆదాయాన్ని మియా పాలీస్ సమకూర్చుకుందని సమాచారం. నియో పాలిష్ బాచుపల్లి మేడిపల్లి ప్రాంతాలలో అత్యంత విలువైన భూములు ఉన్నాయి. ఒక పేటలో ఒక ఎకరం 100 కోట్ల పైగా ధర పలికిందని రికార్డు అని సృష్టించారు. ఇలాంటి వాస్తవాలను వెలికి తీయాల్సిన అవసరం ఉంది. పక్షాల నోరు మూపియాలంటే నాడు చేసిన పనులను బయటికి తీసుకువచ్చి ప్రజలకు వాస్తవాలను తెలుపవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉంది. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రమాదం పొంచి ఉందని, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు దూరం చేసే కుట్ర కూడా లేకపోలేదు. ఫేక్ వార్తలను ఫేక్ వీడియోలను అరికట్టాలంటే సోషల్ మీడియను కట్టాడి చేయాల్సిన అవసరం ఉంది. ముందుగా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు పక్కన పెట్టి సరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సపోర్ట్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరో 10 సంవత్సరాల వరకు పరిపాలించాలంటే, ప్రతిపక్షాలను అరికట్టాల్సిన అవసరం. తప్పుడు ప్రచారం చేస్తున్న పత్రికలపై కూడా కేసులు నమోదు చేస్తూ ప్రభుత్వానికి చెందిన సబ్సిడీని ఎత్తివేయాల్సిన అవసరం. ముఖ్యమంత్రిగా గట్టి నిర్ణయం తీసుకోన్నట్లయితే ప్రభుత్వానికి ప్రమాదం పొంచి ఉందని చెప్పాలి.

## రాష్ట్రంలో సంతోషంగా ఉన్నది రేవంత్ ఒక్కరే



- కాంగ్రెస్ ను నమ్మితే చేతిల చిప్ప పెట్టారు
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడగొట్టాలి
- జనాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

**చట్టం మల్కాజిగిరి:** తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డిని నమ్మి మోసపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం మల్కాజిగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాపం అని కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే.. రాష్ట్ర ప్రజల చేతిలో చిప్ప పెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డి చెప్పిన అవాస్తవ, అసంబద్ధ హామీలు నమ్మి ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెట్టుకున్నారని అన్నారు. 'ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు, కానీ పదేపదే మోసపోతే అది మన తప్పవుతుంది. కాబట్టి ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను తిప్పికొట్టాలి' అని ప్రజలను సూచించారు. 'ఒకే తప్పును మళ్లీ చేయొద్దు. జీహెచ్ఎంసీతో పాటు రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తిరస్కరించండి' అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం దారుణంగా వెనుకబడుతున్నా, ఒక్క రేవంత్ రెడ్డి మాత్రం ఆనందంగా ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. రేవంత్ పాలన వలన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారన్నార. ఇక జనాల పరిస్థితి చెప్పనవసరం లేదన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తారని కేటీఆర్ ప్రశంసించారు. 'డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే, మంచి మార్పు సాధ్యమవుతుందని ఆయన నిరూపించారు. ఎన్నిక ఏదైనా, సందర్భం ఏదైనా ఈసారి ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఆత్మ, స్వభిమానం కాపాడాలన్నా..నలుగురికి భరోసా కల్పించాలన్నా బీఆర్ఎస్ వల్లే సాధ్యం. అందుకే సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను సక్సెస్ చేయాలి' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నేనూ పవన్ కల్యాణ్ ఫ్యాన్ నే



- ఆయనపై ఎమ్మెల్సీ కవిత కామెంట్స్ ఆమె అహంకారానికి నిదర్శనం
- బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్

**చట్టంహైదరాబాద్:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ను ఎమ్మెల్సీ కవిత విమర్శించడం ఆమె అహంకారానికి నిదర్శనమని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం కావడం ఏపీ ప్రజల దురదృష్టమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పవన్ కల్యాణ్‌పై కవిత చేసిన వ్యాఖ్యలపై ధర్మపురి అర్వింద్ ఫైర్ అయ్యారు. కోట్లాది మంది అభిమానులు ఉన్న పవన్ కళ్యాణ్‌పై కవిత వాఖ్యలు అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. నేను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని.. ఆయన కెరీర్‌ని త్యాగం చేసి ప్రజా సేవలోకి వచ్చారని కొనియాడారు. అధికారం కోల్పోయినా కేటీఆర్, కవితకు అహంకారం ఇంకా తగ్గలేదని దుయ్యబట్టారు. మేము జాతీయ వాదాన్ని మోస్తామని.. కవిత లాగా లిక్కర్ స్కామ్ సంచులు మోయమని సెటైర్ వేశారు. అంబేద్కర్ చావుకు కారణం కాంగ్రెస్ పార్టీనేనిఅర్వింద్ సంచలన ఆరోపణలు చేశారు. అంబేద్కర్‌ను రాజకీయంగా, మానసికంగా హింసించిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. కానీ బీజేపీ అంబేద్కర్ ను ఎంతో గౌరవించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వటంతో పాటు అంబేద్కర్ జీవిత చరిత్రను పంచతీర్థగా అభివృద్ధి చేసింది బీజేపీనేనని పేర్కొన్నారు.

## వాడపల్లి ఆదాయం రూ.4.28 లక్షలు



**చట్టం ఆత్రేయపురం,:** వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. స్వామివారిని దర్శించుకున్న అనంతరం పలువురు భక్తులు అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.4,28,581 వచ్చినట్టు ఉప కమిషనరు, ఈవో నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. స్వామివారి అన్నప్రసాద భవన నిర్మాణానికి తణుకుకు చెందిన పురాణపండ వెంకటశివ సాయిరామ్ రూ. 50,001 విరాళం ఇవ్వగా, దాతలకు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసా దాలు అందచేశారు.

## నిరాశజనక 'ఫలితాలు'



**చట్టం గోకవరం:** గోకవ రం ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో విద్యా ప్రమాణాలు రోజురోజుకూ మరింత దిగజా రుతున్నాయి. ఈనెల 12న విడుదలైన ఇంటర్ ఫలితాలను పరిశీలిస్తే ఇదే నిజమే అని అని పించకమానదు. ద్వితీయ సంవత్సరానికి చెం దిన 158 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 92 మంది(58.22)మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 66 మంది ఫెయిలై నిరుత్సాహ పరిచారు. ఇక ప్రథమ సంవత్సరం ఫలితాలు మరింత ఆందో ళన కలిగిస్తున్నాయి. మొత్తం 214మంది విద్యార్థులకు గాను పరీ క్షకు 204మంది హాజర వ్వగా 63మంది విద్యా ర్థులు(30. 3శాతం) మా త్రమే పాసయ్యారు. మిగిలిన 151 మంది విద్యార్థులు ఫెయిల య్యారు. దీనిని బట్టి స్థానిక జూనియర్ కళా శాలలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**భిన్న అభిప్రాయాలు..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జూనియర్ కళాశాలలపై దృష్టి సారించింది. పాఠ్య పుస్తకాలతో పాటు, మధ్యాహ్న భోజన సదుపాయం కూడా కల్పించింది. అయితే ఆశిం చిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. బోధన సరిగా జర గకపోవడమే ఇందుకు కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువవ్వడం. విద్యార్థుల స్థాయిని అంచనా వేసి అందుకనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వంటి కారణాల వల్లే ఇంత దారుణమైన ఫలితాలు రావడానికి కార ణమని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు.

**కాంట్రాక్టు అధ్యాపకులే ఎక్కువ**

గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 11 మంది అధ్యాపకులు పని చేస్తు న్నారు. వీరిలో ఐదుగురు రెగ్యులర్ కాగా, మిగి లిన ఆరుగురు కాంట్రాక్టు అధ్యాపకులుగా పని చేస్తున్నవారే. పూర్తి స్థాయి అధ్యాపకులు తక్కువగా ఉండడం, కాంట్రాక్టు అధ్యాపకులపైనే ఎక్కువుగా ఆధారపడి తరగతులను నిర్వహిం చడం జరుగుతోంది. దీంతో విద్యార్థులపై ఎవ్వ రికీ సరైన పట్టు లేకుండాపోయింది. వచ్చామా! బోధించామా! వెళ్లామా! అనే రీతిలోనే ఇక్కడ తరగతుల నిర్వహణ ఉందనే విమర్శలు ఉన్నాయి. దీనివల్లే ఈ కళాశాలలో విద్యాప్రమా ణాలు రోజురోజుకు దిగజారు తున్నాయనే ఆరోపణలు ఇటీవల గట్టిగా వినిపిస్తున్నాయి.

## ఆక్వా రైతులకు ప్రభుత్వం అండ

**చట్టంఉండి, :** అమెరికా ఆంక్షలతో ఆక్వా రైతులు ఆందో ళన చెందనవసరం లేదని, మన ప్రాంత ఆక్వా ఉత్పత్తులకు ప్రపంచ దేశాల్లో డిమాండ్ ఉందని డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. ఉండిలో ఆదివారం జరిగిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతుల సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆక్వా కల్చర్ సుస్థిరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో చర్యలు చేపడతామని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మనదేశం లో ఆక్వా రైతులు పండించిన రొయ్యలు ఏదేశంవారికైనా అవసరమేనన్నారు. ఎన్నో దేశాలు మన రైతులు పండించిన రొయ్యలు కావాలని ఎగబడుతున్నా రన్నారు. పంట పండినప్పుడు రొయ్యల ధర తగ్గుగుతందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్ట వలసివుందన్నారు. తాను సీఎం దృష్టికి తీసుకుని వెళతానని ఆయన తెలిపారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ ని యోజకవర్గంలో రు.80లక్షలతో ఆక్వా లేబ్‌రేటరీని ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. ఉండి కేవీకేలో ఆక్వా ల్యాబ్‌ను ఆధునీకరిస్తామన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ఆక్వా రైతులకు మంచి రోజులు రానున్నాయన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆక్వా రైతుల సదస్సులో వచ్చిన సమస్యలను తాను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతానని తెలిపారు. ఈ నెల 15న కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమావేశంలో ఆక్వా రైతుల సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కిన సినీ రైటర్.. 40 వేలకు కుచ్చుటోపీ




**చట్టం బంజారాహిల్స్,:** ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే డబ్బులు వస్తాయని నమ్మి ఓ సినీ రచయిత సైబర్ మోసానికి గురయ్యాడు. ఫేస్‌బుక్‌లో వచ్చిన వీడియో చూసి దాదాపు 40 వేల వరకు పోగొట్టుకున్నాడు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ మోసానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ యూసుఫ్‌గూడ సమీపంలోని ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్న శనివారపు జనార్దన్ రెడ్డి సినీ రచయితగా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఫేస్‌బుక్ చూస్తున్న సమయంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్న ఒక వీడియో అతడిని ఆకర్షించింది. ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా మంచి లాభాలు వస్తాయంటూ జీపీటీ ఆడిపెక్స్ అనే యాప్ గురించి నిర్మలా సీతారామన్ చెబుతున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. అమెరికా డాలర్లు పెట్టుబడి పెడితే రెండు వారాల్లో లాభాలు వస్తాయని మరో లింక్‌లో చెప్పారు. ఆ వీడియో చూసిన జనార్దన్ రెడ్డి.. అది నిజమేనని అనుకుని తన భార్య పేరుతో 430 డాలర్లు పెట్టుబడి పెట్టాడు. అయితే కొంత సేపు తర్వాత మరిన్ని డాలర్లు పెట్టుబడి పెట్టాలని రావడంతో అనుమానం వచ్చి వాకబు చేయగా.. తాను చూసిన వీడియో ఫేక్ అని తేలింది. ఇదంతా సైబర్ మోసగాళ్ల పని అని గుర్తించిన బాధితుడు జనార్దన్ రెడ్డి సైబర్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పాటు జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్‌లో రూ.39,694 మేర మోసం జరిగిందంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీటెక్ బయో టెక్నాలజీ రెగ్యులర్ కోర్సును ప్రభుత్వ యూనివర్సిటీల్లో ప్రారంభించాలి: డాక్టర్ అడ్డగట్ల రవీందర్




**చట్టం ఉస్మానియా యూనివర్సిటీ:** రాష్ట్రంలోని ఓయూ, జేఎన్టీయూ, కాకతీయ, శాతవాహన, మహాత్మా గాంధీ వంటి ప్రభుత్వ యూనివర్సిటీలలో బీటెక్ బయోటెక్నాలజీ రెగ్యులర్ కోర్సును 202526 విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని ఓయూ అధ్యాపకుడు డాక్టర్ అడ్డగట్ల రవీందర్ డిమాండ్ చేశారు. కొవిడ్ లాంటి ఎన్నో మహమ్మారులను నియంత్రించే వాక్సిన్ ను బయోటెక్నాలజీ నిపుణులేనని గుర్తు చేశారు. మానవాళి మనుగడకి ముందుచూపుతో, భవిష్యత్ బయోవార్ మహమ్మారులను, పెను సవాళ్లను ఎదుర్కొనే విధంగా మానవాళి బంగారు భవిష్యత్ కోసం కష్టపడుతున్నారని డాక్టర్ అడ్డగట్ల రవీందర్ చెప్పారు. బయోటెక్నాలజీ విభాగంపై సామాజిక స్పృహయే వేలాది తెలంగాణ నిరుపేద విద్యార్థులకు ఊరట అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ యూనివర్సిటీలో ఎంసెట్ మెరిట్‌తో నిరుపేద విద్యార్థులకు స్థానిక కళాశాలలో ఇంజినీరింగ్ విద్యా ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో అభ్యసించే సువర్ణ అవకాశం లభిస్తుందని అన్నారు. దేశమంత ఒక రూల్, కానీ మన తెలుగు రాష్ట్రాలలో మరో రూల్ ఉందని ఆరోపించారు. దీంతో మన తెలుగు రాష్ట్ర విద్యార్థులు పక్క రాష్ట్రలకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి కారణంగా ఒక్కో విద్యార్థికి రూ.1520 లక్షల ఆర్థిక భారం పడుతోందని వాపోయారు. ఎంపీసీ విద్యార్థులు ఐఐటీ జేఈఈ పరీక్ష ద్వారా ఐఐటీ, ఎన్ఐటీలలో ప్రవేశం పొందవచ్చని వివరించారు. కానీ బైపీసీ విద్యార్థులు ఆ కోర్సులో చేరేందుకు అవకాశం లేదని అన్నారు. దాంతో వారు పక్క రాష్ట్రాలకు వెళ్లి లక్షల ఖర్చుతో బీటెక్ చదువుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బైపీసీ విద్యార్థులకు సైతం బీటెక్ బయోటెక్నాలజీలో చేరేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్రంలో ఇప్పటికే ప్రైవేటు యూనివర్సిటీలలో బైపీసీ విద్యార్థులకు బీటెక్‌లో చేరేందుకు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. కొవిడ్ పరిణామాలతో ప్రపంచ వ్యాప్తంగా బయోటెక్నాలజీ రంగానికి ప్రాధాన్యం పెరిగిందని, ఈ రంగంలో నిపుణుల కొరతను అధిగమించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని చెప్పారు.

## పాలన చేతగాక రాష్ట్రాన్ని దిగజారుస్తున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై దాసోజు శ్రవణ్ ధ్వజం



**చట్టం బంజారాహిల్స్:** అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. అందుకే గతంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణను రోజురోజుకూ అన్ని రంగాల్లో దిగజారుస్తున్నారని విమర్శించారు. ఏప్రిల్ 17న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవసభ సన్నాహక సమావేశాన్ని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో విజయం సాధించడంతో పాటు పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్ర స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన ఘనత ఉద్యమసారథి కేసీఆర్‌దే అని కొనియాడారు. వడ్డించిన విస్తరిలా ఉన్న రాష్ట్రాన్ని అబద్ధాలు, అపోహలతో కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తోందన్నారు. జీడీపీలో, తలసరి ఆదాయంలో ముందున్న తెలంగాణ ప్రస్తుతం గణనీయంగా పడిపోయిందంటే కాంగ్రెస్ పార్టీ చేతగానితనమే అని అరోపించారు. మంత్రుల మధ్యన సమన్వయం లేదని, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ టికెట్ మీద గెలిచి అధికారం కోసం ఇతర పార్టీలోకి వెళ్లిన నేతలకు బుద్ధి వచ్చేలా చేసేందుకు కార్యకర్తలంతా సమిష్టిగా ఉన్నారని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా గులాబీ జెండాను వదిలిపెట్టకుండా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని నమ్మి తామంతా పనిచేస్తున్నారని తెలిపారు. పార్టీ నేతలందరూ సమన్వయంతో పనిచేసి ఏప్రిల్ 27న వరంగల్ సభకు భారీ ఎత్తున తరలిరావాలని సూచించారు. డివిజన్ వారీగా సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకుందామని పేర్కొన్నారు.

## లంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దే : తలసాని శ్రీనివాస్ యాదవ్



**చట్టం బేగంపేట, :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తలసాని శ్రీనివాస్ అధ్యక్షతన హైదరాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని ఈ నెల 27న ఘనంగా జరుపుకుందామని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తలసాని పిలుపునిచ్చారు. 27 వ తేదీన ఉదయం 10 గంటలకు అన్ని డివిజన్లలలో తోరణాలు, జెండాలతో అత్యంత సుందరంగా అలంకరణ చేసి జెండాలను ఆవిష్కరించాలని సూచించారు. అనంతరం వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేసీఆర్‌ను బలపర్చాలని కోరారు. 15 నెలల కాంగ్రెస్ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని తలసాని తెలిపారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి పేదలు ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# జానారెడ్డి ధృతరాష్ట్రుడు

- నాకు మంత్రి పదవి రాకుండా జరుగుతున్న కుట్రల్లో ఆయన పాత్ర ఇదే
- నేను అడుక్కొనే స్థితిలో ఎప్పుడూ లేను
- అన్నదమ్ములు మంత్రులుగా ఉంటే తప్పేంటి?
- నాకు మినిస్టర్ పదవి ఖాయమైనా.. జానారెడ్డి అడ్డుకుంటున్నరు
- 30 ఏళ్లు అన్నీ అనుభవించిన ఆయనకు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు ఇప్పుడు గుర్తుకొచ్చాయా?
- కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్



**చట్టం చౌటుప్పల్:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ హోంమంత్రి జానారెడ్డిపై ఆ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తనకు మంత్రి పదవి రాకుండా జరుగుతున్న కుట్రల్లో జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్రను పోషిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. తనకు మంత్రి పదవి ఇస్తానని పార్టీ హామీ ఇచ్చిందన్నారు. కానీ, తనకు మంత్రి పదవి విషయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. 'జానారెడ్డివంటి వారు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారు. నేను అడుక్కొనే స్థితిలో ఎప్పుడూ ఉండను. మంత్రి పదవి అడుక్కుంటే వచ్చేది కాదు. జానారెడ్డి 30 ఏళ్ల పాటు మంత్రి పదవి అనుభవించారు. రంగారెడ్డి, హైదరాబాద్‌కు పదవి ఇవ్వాలని ఇప్పుడు గుర్తుకొచ్చిందా?' అని రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి ఖాయమైనా.. కావాలనే జానారెడ్డి అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. అధిష్టానం తనపై నమ్మకం ఉంచి మంత్రి పదవి ఇస్తే.. దాన్ని బాధ్యతగా భావిస్తానన్నారు. సమర్థత ఉన్న నాయకులకు మాత్రమే మంత్రి పదవులు ఇవ్వాలంటూ రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి: వేముల వీరేశంనకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. మేమంతా రాజగోపాల్ రెడ్డి కోసం ఎక్కడ సంతకం చేయాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రాజగోపాల్ రెడ్డి లాంటి గొప్ప వ్యక్తికి మంత్రి పదవి ఇస్తే పార్టీ, ప్రభుత్వం మరింత బలపడుతుందని మేము భావిస్తున్నామని అన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మీద విజన్, సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లా మీద రాజగోపాల్ రెడ్డికి పూర్తి పట్టు ఉందన్నారు. ప్రజల్లో, అభిమానుల్లో రాజగోపాల్ రెడ్డి స్థానం ఎప్పటికీ సుస్థిరంగా ఉంటుందని తెలిపారు. రాజగోపాల్ రెడ్డికి జిల్లాలోనే కాదు రాష్ట్రమంతా అభిమానులు ఉన్నారని అన్నారు. 'చామల కిరణ్ కుమార్ రెడ్డి అనే నేను పెద్ద పాపులర్ పర్సన్ కాదు. పార్టీలో కింది స్థాయి నుంచి కష్టపడితే పార్టీ నాకు టికెట్ ఇచ్చింది. నా గెలుపును తన భుజాల మీద వేసుకొని గెలిపించిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి. రాజగోపాల్ రెడ్డి లేకపోతే నా గెలుపు అంత సులువు అయ్యేది కాదు. తనను ఎంపీగా గెలిపిస్తే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవమే. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి క్రియాశీలక పాత్ర రాజగోపాల్ రెడ్డిది. 2014 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లీడర్లను ఆర్థికంగా ఆదుకున్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి. ఇచ్చిన మాట ప్రకారం రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి' అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## సలేశ్వరానికి పోటెత్తిన భక్తులు



- అమ్రాబాద్ శ్రీశైలం రూట్ లో ట్రాఫిక్ జామ్
- 6 కి.మీలు నిలిచిపోయిన వాహనాలు
- ట్రాఫిక్ ను క్లియర్ చేసిన వలంటీర్లు, అటవీ సిబ్బంది

**చట్టం, అమ్రాబాద్:** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని సలేశ్వరానికి వెళ్లే భక్తులతో శ్రీశైలం మెయిన్ రోడ్ లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఆదివారం మన్ననూర్ చెక్‌పోస్టు వద్ద సలేశ్వరం వెళ్లే వాహనాలు టోల్ ఫీజు చెల్లించే క్రమంలో ఆలస్యం జరిగింది. దీంతో చెక్‌పోస్టు నుంచి సుమారు 6 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సిద్ధాపూర్ క్రాస్ వరకు రద్దీగా మారింది. దీంతో ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. అతి కష్టం మీద వలంటీర్లు, అటవీ శాఖ సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఏటా చైత్రపౌర్ణమి సందర్భంగా మూడ్రోజుల పాటు సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర నిర్వహిస్తుంటారు. ఈ ఉత్సవానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. వరుస సెలవుల నేపథ్యంలో శ్రీశైలానికి కూడా భక్తులు భారీగా తరలి వస్తున్నారు.

## అభిషేక్ శర్మ.. చేజింగ్ లో రికార్డ్

- పంజాబ్ పై దుమ్మురేపిన అభిషేక్ శర్మ
- 55 బాల్స్ లో 141 రన్స్
- చేజింగ్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్
- మార్కస్ స్టాయినిస్ రికార్డును చెరిపేసిన అభిషేక్




**చట్టం స్పోర్ట్స్:** పంజాబ్ కింగ్స్ పై సెంచరీతో కదం తొక్కి.. సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయంలో అభిషేక్ శర్మ (141) కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సూపర్ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. లక్ష్య ఛేదన సమయంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. గతంలో మార్కస్ స్టాయినిస్ (124) రికార్డును అభిషేక్ అధిగమించాడు. ఈ సీజన్‌లోని గత ఐదు మ్యాచుల్లో కేవలం 51 పరుగులే చేసిన అభిషేక్.. పంజాబ్‌పై శనివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో దుమ్మురేపాడు. 40 బాల్స్ లోనే సెంచరీ కొట్టిన అభిషేక్.. ఓవరాల్‌గా 55 బాల్స్ లో 14 ఫోర్లు, 10 సిక్స్ లతో విరుచుకుపడ్డాడు. 141 రన్స్ చేసి సన్ రైజర్స్ గెలుపులో కీ రోల్ ప్లే చేశాడు. దీంతో 246 పరుగుల టార్గెట్‌ను హైదరాబాద్ మరో 9 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ క్రమంలో వికెట్ల వెనుకగా క్రికెటింగ్ షాట్లు ఆడి అభిషేక్ అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాడు. గతంలో ఎప్పుడూ ఇలాంటి షాట్లు కొట్టలేదని స్వయంగా అతడే వెల్లడించడం గమనార్హం.ఫామ్ లోకి రావడం అంత ఈజీగా కాదు: అభిషేక్ 'ఫామ్ అందుకోవడం ఏ ఆటగాడికీ అంత సులువు కాదని.. కెప్టెన్, మేనేజ్‌మెంట్ మద్దతు ఉండాలని మ్యాచ్ ముగిసిన అనంతరం అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు. ఆ విషయంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. నేను బాగా ఆడకపోయినప్పుడూ మద్దతు ఇచ్చారు. ఈ మ్యాచ్ నాతోపాటు ట్రావిస్ హెడ్‌కు ఎంతో ప్రత్యేకం. క్రీజులో మాట్లాడుకుంటూనే ఉన్నాం. సాధారణంగా నేను స్టంప్స్ వెనుక నుంచి షాట్లు కొట్టేందుకు ప్రయత్నించను. కానీ, ఈసారి మాత్రం కొత్తగా కొట్టాలని భావించా. దానికి కారణం బౌండరీ సైజ్‌తోపాటు పిచ్ మీద పెద్దగా బౌన్స్ లేదు. ప్రేక్షకుల్లో అభిమానులతోపాటు నా తల్లిదండ్రులు ఉన్నారు. ఇలాంటి ఆరెంజ్ ఆర్మీ ఉండటం చాలా లక్కీ. మా సహజమైన ఆటతీరును ప్రదర్శించేందుకు ప్రయత్నించాం. ఇప్పుడీ సెంచరీ నాకెంతో స్పెషల్. దీంతో వరుస వైఫల్యాలకు బ్రేక్ పడింది. ఫామ్ అందుకోవడం యువ క్రికెటర్‌గా చాలా కష్టమే. టీమ్ లో మంచి వాతావరణం వల్లే ఇది సాధ్యమవుతుంది. ఈ సందర్భంగా యువరాజ్ సింగ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నా. అతడితో నిరంతరం మాట్లాడుతూనే ఉంటా. అలాగే సూర్యకుమార్ యాదవ్‌కు థ్యాంక్స్' అని అభిషేక్ వెల్లడించాడు. సెంచరీ చేసిన అనంతరం అభిషేక్ శర్మ తన జేబులోని ఓ కాగితం తీసి అందరికీ చూపించాడు. 'ఇది ఆరెంజ్ ఆర్మీ కోసం' అని అందులో ఉంది. మరి ఆ చీటీని అభిషేక్ ఎప్పుడు సిద్ధం చేసుకున్నాడనేది ట్రావిస్ హెడ్ రివీల్ చేశాడు. 'అభిషేక్ చూపించిన ఆ కాగితం గత ఐదు మ్యాచుల నుంచీ ఉంది. ఆరో మ్యాచ్‌లో దానిని బయటపెట్టాడు' అని తెలిపాడు.

## రెండురోజులు ఈ జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు..



**చట్టం ;**తెలంగాణలో మరో రెండురోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాల్లో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం నుంచి ద్రోణి సగటున సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. కోస్తాంధ్ర, యానాం, మధ్య ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతోందని చెప్పింది. ఈ క్రమంలో తెలంగాణలో రాబోయే రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలకు పెరుగుతాయని పేర్కొంది.

## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు అంతా సిద్ధం.. రేపే జీవో రిలీజ్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**చట్టం హైదరాబాద్:** అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రకటించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటీ తుది సమావేశం జరిగింది. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చట్టం విధివిధానాలను వివరించే జీవోను రేపు జారీ చేస్తామని తెలిపారు. సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు దామోదర్ రాజ నరసింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్, వన్‌మ్యాన్ కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అమలు మార్గ దర్శకాలను కమిటీ క్షుణ్ణంగా సమీక్షించి, జీవో జారీ చేయడానికి తుది ఆమోదం తెలిపింది. షెడ్యూల్డ్ కులాలకు ప్రస్తుతం ఉన్న 15 శాతం రిజర్వేషన్లను హేతుబద్ధీకరించడం ఈ ఎస్సీ వర్గీకరణ చట్టం లక్ష్యం. ఇందులో 59 ఎస్సీ ఉప కులాలను పరస్పర వెనుకబాటుతనం ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ 1లో అత్యంత వెనుకబడిన 15 వర్గాలు ఉన్నాయి. మొత్తం ఎస్సీ జనాభాలో ఈ వర్గాలకు చెందిన వారు 3.288 శాతం ఉన్నారు. వారికి ఒక శాతం రిజర్వేషన్లను కేటాయించారు. మధ్యస్తంగా ప్రయోజనాలను పొందే 18 వర్గాలను గ్రూప్ 2లో చేర్చారు. మొత్తం ఎస్సీ జనాభాలో వీరు 62.74 శాతం ఉండగా.. 9 శాతం రిజర్వేషన్లను కేటాయించారు. సాపేక్షంగా మెరుగైన 26 వర్గాలకు గ్రూప్ 3లో చేర్చారు. వీరు ఎస్సీ జనాభాలో 33.963 శాతం ఉండగా.. 5 శాతం రిజర్వేషన్లు పొందనున్నారు. కాగా, ఎస్సీ వర్గంలో క్రిమీలేయర్‌ను ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును కూడా కేబినెట్ సబ్ కమిటీ తిరస్కరించింది. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఏ ఉప సమూహాన్ని మినహాయించకుండా సమాన ప్రయోజనాలను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఏ ప్రయోజనాలను నీరుగార్చబోమని, అన్ని ఎస్సీ వర్గాల హక్కులను కాపాడుతూ న్యాయాన్ని పెంపొందించడానికి వర్గీకరణ రూపొందించబడిందని ఆయన హామీ ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు ప్రస్తుతం 15% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని అన్నారు. తెలంగాణలో ఎస్సీ జనాభా దాదాపు 17.5% పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2026 జనాభా లెక్కల డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం రిజర్వేషన్లను పెంచే విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

## నా మంత్రి పదవి విషయంలో రాజకీయాలు చేస్తున్నరు..! జానారెడ్డిపై రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**చట్టం ;**మంత్రి పదవిపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. నా మంత్రి పదవి విషయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఏ మంత్రి పార్లమెంట్ సభ్యుడిని గెలిపించారు? అంటూ ఆయన ప్రశ్నించారు. చాలామంది మంత్రులను తెలంగాణలో పార్లమెంట్‌కో ఇన్‌చార్జిని పెట్టారని.. కానీ, మంత్రి ఇన్‌చార్జిగా భువనగిరికి రాలేదని.. ఒక ఎమ్మెల్యేను ఇన్‌చార్జిగా కాంగ్రెస్ పెట్టిందన్నారు. అన్ని పార్లమెంట్‌లకు మంత్రులు ఇన్‌చార్జిలుగా మంత్రులను పెడితే.. నాకు కెపాసిటీ లేకపోతే, నాకే ధైర్యం లేకపోతే, నాకే మంచి పేరు లేకపోతే.. నాకే గెలిపించకపోతే నన్ను ఎందుకు ఇన్‌చార్జిగా పెట్టారన్నారు. తెలంగాణలో అంతా మంత్రులను ఇన్‌చార్జిలుగా పెట్టి.. భువనగిరికి ఎందుకు ఎమ్మెల్యేను అయిన నన్ను ఇన్‌చార్జిగా పెట్టారు ? గెలిపించే సత్తా ఉంది.. ప్రజల్లోకి వెళ్తాడనే కదా? అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే బాధ్యత ఎవరిది? ఇన్‌చార్జ్‌గా పెడితే గెలిపించామా లేదా? అంటూ గుర్తు చేశారు. ఆదిలాబాద్, మహబూబాబ్‌నగర్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, మెదక్, కరీంనగర్‌లో కాంగ్రెస్ గెలిచిందా? మరి ఈ మంత్రులంతా ఎక్కడికి పోయారు అంటూ నిలదీశారు. దయా దాక్షిణ్యాలపై మీరు పదవి ఎప్పుడిస్తరని మేం ఎదురుచూస్తం లేమని.. నిజంగా పార్టీ బతకాలంటే.. ప్రభుత్వానికి మంచి పేరు తేవాలంటే నిజాయితీగా, సమర్థవంతంగా, ప్రజల కోసం, పార్టీ కోసం, ప్రభుత్వానికి పేరు తీసుకువచ్చే వ్యక్తులకు మంత్రి పదవి ఇవ్వాలంటున్నామననారు. ఈ పైరవీ కారులను పక్కన పెట్టాలని అధిష్టానానికి సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా కావాలని, యువకుడిని ప్రోత్సహించాలన్నారు. పార్టీ కోసం కష్టపడేవారిని, మానవత్వంతో పని చేసి, ప్రజలు, కార్యకర్తలతో మమేకమై.. అవసరమైతే ఢీ అంటే ఢీ అని కొట్లాడే శక్తి ఉన్న వారికి అధికారం ఇస్తే ప్రజలు సంతోషిస్తరని, పార్టీకి లాభం జరుగుతుందన్నారు. దారినపోయే దానయ్యకు పదవి ఇస్తే కొట్లాడుతడా? అంటూ ప్రశ్నించారు. పదవి అడుక్కునే పరిస్థితి లేనన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుండాలని, రాష్ట్రంలోని పేదలకు కాంగ్రెస్ అండగా ఉండాలని నిజాయితీ ఉన్న వ్యక్తినన్నారు. నా విషయంలో కొందరు నాయకులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని.. ధర్మరాజులా ఉండాల్సిన ఉండాల్సిన జానారెడ్డి కూడా మహాభారతంలో ధృతరాష్ట్రుడి పాత్ర పోషించాడంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ఈ విషయంలో చాలా బాధగా అనిపించిందని.. నాలాంటి వ్యక్తికి ఏదైనా వస్తుందంటే.. పది మందికి పనికివచ్చే మనిషిని, వెయ్యి మందిని కాపాడే వ్యక్తిని.. నాలాంటి వ్యక్తికి అడ్డం తగులుతుండంటే.. ఏం చెప్పాలో అర్థం కావడం లేదన్నారు. ఎందుకంటే ఎక్కువగా చెప్పలేనని.. చెప్పాల్సిందంతా చెప్పానన్నారు. నన్ను చూస్తే అందరూ భయపడుతున్నారని.. నేను వస్తుంటే.. వామ్మో వస్తడంటే ఏం చేస్తడో.. మన మాట ఇంటడా లేదా అనుకుంటారేమోనని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు.ఇదిలా ఉండగా.. తెలంగాణ కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ నెలలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని భావించినా.. అది జరుగలేదు. మంత్రి పదవి రేసులో మొదటి నుంచి రాజగోపాల్‌రెడ్డి పేరు వినిపిస్తూ వస్తున్నది. ఇటీవల మంత్రి వర్గ విస్తరణపై సీనియర్ నేత జానారెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. పార్టీలోని సీనియర్లకు మంత్రివర్గంలో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మంత్రివర్గ కూర్పులో సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకోవాలని.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాజాగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana – 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com